
# కాంగ్రెస్ వస్తే పెన్షన్లు, కరెంట్ బంద్

**రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి**



2లో...

నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 27, ఆగష్టు 2023 | 16 పేజీలు




# పారదర్శకంగా ఓటర్ జాబితా రూపకల్పనకు చర్యలు తీసుకోవాలి

**-అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి**

**-రాష్ట్ర ఎన్నికల జాయింట్ ప్రధాన అధికారి సర్ఫరాజ్ అహ్మద్**

భువనగిరి, ప్రభాతవార్త :

అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ జిల్లా కలెక్టర్‌లకు సూచించారు. శనివారం ఆయన రాష్ట్ర జాయింట్‌ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్, ఇతర రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికలపై జిల్లా కలెక్టర్‌లతో నిర్వహించిన వీడియో కన్ఫరెన్స్‌లో మన రాష్ట్రంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ, పోలింగ్ కేంద్రాల ధృవీకరణ, నూతన ఓటర్‌ల నమోదు, ఓటర్‌లు

2లో...

**సెప్టెంబర్ 10న సూర్యాపేటలో బిసి జనగర్జన సభ**

**జనాభాకనుగుణంగా టిక్కెట్లు ఇవ్వాలి, చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్**

# పోరుకు.. సిద్ధం



2 లో..



ప్రభాతవార్త, సూర్యాపేట

రాష్ట్రంలో సుమారు 60 శాతం బిసిలు ఉన్నారు. నూటికి 60 శాతం ఉన్న బిసిలు వివిధ పార్టీల్లో ఉన్నారు. ఎన్నికల్లో తమ వంతు ప్రభావం చూపుతున్నారనేది బహిరంగ రహస్యం, ఈ నేపథ్యంలో జరగబోయే శాసనసభ, పార్లమెంట్ ఎన్నికల్లో బిసి జనాభాకనుగుణంగా టిక్కెట్లు కేటాయించాలని వారు డిమాండ్ చేస్తూ పోరుకు సిద్ధమవుతున్నారు. సెప్టెంబర్ 10న సూర్యాపేటలో రాష్ట్ర బిసి జనగర్జన సభ నిర్వహించేందుకు సమాయాత్తం అవుతున్నారు. అన్ని పార్టీల్లోని బిసిలను ఐక్యం చేసి ఈ సభ ద్వారా రాజకీయ పక్షాల కళ్లు తెరిపించాలనేది వారి లక్ష్యం.

## యూరియా కోసం రైతుల చెప్పుల లైన్



వలిగొండ, ప్రభాతవార్త :

మండలంలోని వేములకొండ పీఏసీ ఎస్‌లో యూరియా కోసం రైతులు లైన్‌లో చెప్పులను ఉంచారు. యూరికా దొరకకపో వడంతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి యూరియా అందుబాటులోకి తీసుకుని వచ్చి ఉంచాలని రైతులు కోరుతున్నారు.

# కేసీఆర్ మాటలకు మోసపోవద్దు



2లో...

**- ఉమ్మడి జిల్లాలో 12 సీట్లు గెలుస్తాం**

**- వారంలో కాంగ్రెస్ పార్టీ మొదటి లిస్ట్**

**- భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

నల్లగొండటౌన్ ఆగస్ట్ 26 ప్రభాతవార్త

వచ్చే ఎన్నికలలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు మాటలకు ప్రజలు మరోసారి మోసపోద్దని భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో జరిగిన ప్రైవేట్ కార్య క్రమానికి హో జరయ్యారు. ఈ సందర్భంగా నల్లగొండ మండలం వెలుగుపల్లి గ్రామానికి చెందిన 200మంది వివిధ పార్టీల నాయకులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ 12 స్థానాలు గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. వారంలోపల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల మొదటి లిస్ట్ విడుదల జరుగుతుందని పేరొ 2న్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రూ.2లక్షల రుణమాఫీపై మొదటి

## రాష్ట్ర వ్యాప్తంగా హరితహారంలో 270 కోట్ల

# మొక్కలు నాటాం

**-7.7 శాతం పచ్చదనం పెరిగింది**

**-పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి ప్రిన్సిపల్ సెక్రటరి సందీప్‌కుమార్ సుల్తానియా**

భువనగిరి, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హరితహారం కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టిన ఇప్పటి వరకు 270 కోట్ల మొక్కలు నాటిందని, రాష్ట్రంలో 7.7 శాతం పచ్చదనం పెరిగిందని, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి సందీప్ కుమార్ సుల్తానియా అన్నారు.





2వ పేజీలో...

# పోరుకు సిద్ధం

(మొదటి పేజీ తరువాయి..)

దశాబ్దాల తరబడి హక్కులు, సమస్యల సాధనకు బిసిలు పోరు సాగిస్తున్నారు. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా వాయిస్ వినిపిస్తున్నారు. ఆందోళనలు చేపడుతున్నారు. ప్రభుత్వానికి, మంత్రులకు వినతిపత్రాలు అందజేస్తున్నారు. సమస్యలు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడ అన్న చందంగా ఉండిపోతున్నాయి. ఎన్నికల సమయంలో రాజకీయపక్షాలు బిసి ఓట్లతో గద్దెనెకు ్కతున్నారే తప్ప ఆ తరువాత మొండి చేయి చూపుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రతి సారి ఎన్నికల ముందు సభలు, సమావేశాలు నిర్వహించడం, ఆందోళనలు చేపట్టడం, వివిధ రాజకీయ పక్షాల దృష్టికి తీసుకురావడం తప్ప ఆచరణలో సమస్యలు కార్యరూపం దాల్చడం లేదు. ఏ రాజకీయ పక్షమైనా అధికారం చేపడుతున్నారంటే వెనుక బిసిల ప్రభావం తప్పనిసరిగా ఉంటుందని ఆ సంఘం నేతలు డంకా భజాయించి చెబుతున్నారు. బిసిల మద్దతు, సహకారంతో గద్దెనెక్కిన రాజకీయ పక్షాలు మాత్రం డిమాండ్ల పరిష్కారంలో నిర్లక్ష్యం చేస్తున్నాయని పలువురు బిసి నేతలు విమర్శిస్తున్నారు. రాష్ట్రంలో సుమారు 60 శాతం బిసిలు ఉన్నారు. నూటికి 60 శాతం ఉన్న బిసిలు వివిధ పార్టీల్లో ఉన్నారు. ఎన్నికల్లో తమ వంతు ప్రభావం చూపుతు న్నారనేది బహిరంగ రహస్యం, ఈ నేపథ్యంలో జరగబోయే శాసనసభ, పార్లమెంట్ ఎన్నికల్లో బిసి జనాభాకనుగుణంగా టిక్కెట్లు కేటాయించాలని వారు డిమాండ్ చేస్తూ పోరుకు సిద్ధమవుతున్నారు. సెప్టెంబర్ 10న సూర్యాపేటలో రాష్ట్ర బిసి జనగర్జన సభ నిర్వహించేందుకు సమాయాత్తం అవుతున్నారు. అన్ని పార్టీల్లోని బిసిలను ఐక్యం చేసి ఈ సభ ద్వారా రాజకీయ పక్షాల కళ్లు తెరిపించాలనేది వారి లక్ష్యం. ఈ క్రమంలో ఇప్పటి నుండే ఒక ప్రణాళికాబద్ధంగా బిసిలు ముందుకు సాగుతున్నారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా ఈ సారి వెనకడుగు వేసే ప్రసక్తి లేదని వారంటున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ సమయం సమీపిస్తున్నందున బిసి జనాభా ప్రకారం సీట్లు సాధించుకోవాలనే గట్టి పట్టుదలతో వారు ఉన్నారు. చట్టసభల్లో రిజర్వేషన్లు కలి ్పంచాలని, ఉద్యోగాల్లో సైతం రిజర్వేషను ్ల అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అన్ని రాజకీయ పార్టీల మేనిఫెస్టోలలో బిసి కులగణన చేపట్టే విషయాన్ని చేర్చాలని కోరుతున్నారు. బిసిలలో 14 కులాల వారికి ఒక్కొక్కరికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించగానే సరిపోదని వారంటున్నారు. ఆర్థిక సహాయం ఆశ చూపి ఓట్లు దండుకోవాలనుకుంటే నమ్మే వారు ఎవరూ లేరని పేర్కొంటున్నారు. రాజకీయ, ఉద్యోగ, ఉపాధి రంగాలలో సముచిత ప్రాధాన్యత కల్పించాలం టున్నారు. ఇదిలా ఉండగా రాష్ట్రంలో 60 శాత ం బిసి జనాభా ఉండగా బిఆర్ఎస్ కేవలం 23 మందికి మాత్రమే టిక్కెట్లు కేటాయించిందని పలువురు బిసి నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని నియోజకవర్గాల్లో బిసి బలం ఉండి కూడా టిక్కెట్లు చేజార్చుకోవాల్సి న పరిస్థితి నెలకొందని వాపోతున్నారు. రాష్ట్రంలో 119 నియోజకవర్గాలు ఉండగా కేవలం 23 సీట్లకే పరిమితం చేయడం ఎంత మేరకు సమంజసమంటున్నారు. కొ ంత మంది బిసి అభ్యర్థులకు టిక్కెట్లు ఇవ్వగా అక్కడ రాజకీయ పరిస్థితుల దృష్ట్యా సిటి ్టంగ్ అభ్యర్థులను మార్చాలంటున్నారు. కోదాడ, నాగార్జునసాగర్ నియోజకవర్గాల్లో సిట్టింగ్ అభ్యర్థులను మార్చాలంటూ అసమ్మతి నేతలు ప్రగతి భవన్ బాట పట్టిన సంగతి తెలిసిందే. అసమ్మతివాదుల లొల్లి రోజు రోజుకు పెరుగుతుంది. అసమ్మతి జ్వాలలను ఆపేందుకు అధిష్టానం ప్రయత్నిస్తుంది. అంతే కాకుండా బిఆర్ఎస్‌లో అసంతృప్తిగా ఉన్న తిరుగుబాటు బావుటా ఎగురవేసే బిసిలను తమ వైపు తిప్పుకునే పనిలో కాంగ్రెస్, బిజెపిలు శతవిధాలా ప్రయత్నిస్తున్నాయి. సదరు పార్టీలు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులను నేటికీ ప్రకటించలేదు. కొ ంత సమయం పట్టే అవకాశం ఉంది. అసంతృప్తి, అసమ్మతివాదులను పార్టీలో చేర్చుకునేందుకు కాం గ్రెస్, బిజెపిలు తలుపులు తెరిచాయి. సముచిత ప్రాధాన్యం కల్పించే ఆలోచనలో ఆయా పార్టీలు ఉన్నాయి. బిసిలు బలంగా ఉన్న నియోజకవర్గాల్లో అన్ని కోణాల నుండి పరిస్థితులను పరిశీలించి టిక్కెట్లు కేటాయించేందుకు ఒక వైపు కాంగ్రెస్, మరో వైపు బిజెపిలు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నాయి.

టిక్కెట్ల కోసం కాంగ్రెస్ తరపున ఎంతో మంది ధరఖాస్తులు చేసుకున్నారు. పరిశీలన కార్యక్రమం కొనసాగుతుంది. వారం రోజుల్లో కాంగ్రెస్, బిజెపిలు అభ్యర్థుల ప్రకటన విషయంలో స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఏది ఏమైనప్పటికీ రాజకీయ పక్షాలు జరగబోయే ఎన్నికలను ప్రతిష్టాత ్మకంగా తీసుకుని గెలుపు గుర్రాలకు టిక్కెట్లు ఇచ్చి అధికారం చేజిక్కించుకునేందుకు శతవిధాలా ప్రయత్నిస్తున్నాయి. ఈ క్రమంలోనే బిసిల మద్దతు కూడగట్టుకుని ప్రాధాన్యత కల్పించేందుకు వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నాయి.

## కాంగ్రెస్ వస్తే పెన్షన్లు, కరెంట్ బంద్

**తిరుమలగిరి 26 ప్రభాతవార్త:**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేదలకు అందే ఆసరా పెన్షన్లు రైతులకు 24 గంటల కరెంట్ బంద్ అవుతుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని శుభమస్తు ఫంక్షన్‌హాల్లో దివ్యాంగులకు పెంచిన పింఛన్ మంజూరు పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాజస్థాన్, కర్ణాటక, ఛత్తీష్‌ఘడ్ రాష్ట్రాలలో రూ.400 నుండి రూ.1000 మించి పెన్షన్లు ఇవ్వడం లేదని అన్నారు. ప్రధానమంత్రి మోడీ గుజరాత్ రాష్ట్రంలో కూడా రూ.1000 మించి పింఛన్లు ఇవ్వడం లేదని చెప్పారు. ఎన్నికలు రాగానే అమలు కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తారని అన్నారు. మానవత్వం ఉన్న ముఖ్యమంత్రి కెసిఆర్ ఎవరు అడగకుండా దివ్యాంగులకు రూ.3016 నుండి రూ.4016 వరకు పెంచి పింఛన్లు అందిస్తున్నారని అన్నారు. జిల్లాలో 19460 మంది దివ్యాంగులకు పెంచిన పింఛన్లు అందుతాయని చెప్పారు. పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్, పంట పెట్టుబడి కోసం సంవత్సరానికి ఎకరానికి 10 వేలు, రైతు భీమా, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, కెసిఆర్ కిట్టు, అన్ని వర్గాల ప్రజలకు సహకారం అందిస్తున్నారని అన్నారు. రైతులకు రెండుసార్లు 37 వేల కోట్లు రుణమాఫీ చేశారని భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా ప్రభుత్వాలు రైతులకు రుణమాఫీ చేయలేదని చెప్పారు. గ్రామాలకు వచ్చి ఓట్లు అడిగే కాంగ్రెస్, బిజెపి వాళ్లను మీరేం చేశారని నిలదీయాలని చెప్పారు. తుంగతుర్తి నియోజకవర్గంలో కక్షలు, కోట్లాటలతో నెత్తురు పారిన నేలలో పచ్చని పైరులు కనిపిస్తున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్‌కు అందరు అండగా నిలిచి మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు.

**కెసిఆర్ రుణం తీర్చుకుందాం : ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్**

అన్ని వర్గాల ప్రజలను ఆదరించి ఆసరా పింఛన్లను అడగకుండా పెంచి ఆదరించిన ముఖ్యమంత్రి కెసిఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేసి రుణం తీర్చుకుందామని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలోని చివరి భూములకు గోదావరి జలాలు అందించి పచ్చని పైరులతో పంటలు పండించే విధంగా చేసిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌దేనని అన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు పెంచిన మంజూరు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు జిల్లా కో ఆర్డినేటర్ రజాక్, జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ వెంకటనారాయణ, పిడి కిరణ్‌కుమార్, మార్కెట్ చైర్మెన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్, మున్సిపల్ చైర్మెన్ పోతరాజు రజిని రాజశేఖర్, వైస్ చైర్మెన్ సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, ఎంపిపి నెమురుగొమ్ముల స్నేహలత, జడ్పిటిసి దూపటి అంజలి, తహసీల్దార్ రమణరెడ్డి, ఎంపిఓ మారయ్య, కౌన్సిలర్లు, మూడు మండలాల దివ్యాంగులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ మాటలకు మోసపోవద్దు

(మొదటి పేజీ తరువాయి..)



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఎవరు సిఎంగా ఉన్నా తాను కీలకంగా వ్యవహరిస్తూ రుణమాఫీ చేయిస్తానని స్పష్టం చేశారు. సిఎం కెసిఆర్ గతంలో నల్లగొండను దత్తత తీసుకుంటానని చెప్పి ఎలాంటి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. రైతులకు 24గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నామని చెప్పి మోసం చేస్తుందని ధ్వజమెత్తారు. తాను సబ్‌స్టేషన్‌లోకి వెళ్లి పరిశీలించగా ఎక్కడా కూడా 24గంటల విద్యుత్ సరఫరా కావడం లేదన్నారు. దీంతో ప్రభుత్వం వెంటనే రెండు, మూడురోజుల పాటు 24 గంటల విద్యుత్ సరఫరా చేసిందన్నారు. ప్రస్తుతం ఎక్కడ కూడా 14గంటల కన్నా ఎక్కువ విద్యుత్ సరఫరా కావడంలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వహయాంలో ప్రతి గ్రామానికి 100 నుంచి 200 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందన్నారు. గజ్వేల్‌లో 25వేల డబల్ బెడ్ రూంలను నిర్మించి నల్లగొండలో ఎందుకు నిర్మించలేదని ప్రశ్నించారు. ఎని ్నకలు వస్తున్నాయని ప్రభుత్వం రాష్ట్రంలో భూములు అమ్మడంతోపాటు వైన్‌షాపులకు ముందస్తుగానే టెండర్లు వేసి వచ్చిన డబ్బులను సిఎం కెసిఆర్ తమ ఖాతాలో జమ చేసుకున్నాడని ఆరోపించారు. నల్లగొండలో ఒక్క ప్రధాన రోడ్డువేసి అభివృద్ధి జరిగిందని చెప్పుకుంటున్నారు. గత 20 సంవత్సరాలుగా తాను ఎమ్మెల్యేగా, మంత్రిగా పేదల సంక్షేమం కోసం ఎన్నో అభివృద్ధి పనులు చేశానని, వ్యక్తిగతంగా కూడా సహాయ సహకారాలు అందించానని అన్నారు. వచ్చే ఎన్నికలలో తనను నల్లగొండ నుంచి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సూర్యాపేటలో జరిగిన బహిరంగ సభలో 50 ఏళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి చేయలేదని పచ్చి అబద్దాలు ఆడాడని విమర్శించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12కు 12 సీట్లు గెలుచుకుంటామని అన్నారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఈసారి ప్రజలు గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, పలువురు కౌన్సిలర్లు, వెలుగుపల్లి మాజీ సర్పంచ్ జూలకంటి వెంకటరెడ్డి, నాయకులు చెల్ల పద్మారెడ్డి, బ్రహ్మాచారి, చెలక సైదిరెడ్డి, ఎం.రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా ఓటర్ జాబితారూపకల్పనకు చర్యలు తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి..)

జాబితాలో లింగ నిష్పత్తి, జనాభా నిష్పత్తి తదితర అంశాలపై జిల్లా కలెక్టర్‌లకు పలే సూచనలు చేశారు. పారదర్శకంగా ఓటరు జాబితా రూపకల్పనకు చర్యలు తీసుకోవాలని అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని రెండవ ఓటరు జాబితా సవరణపై విస్తృత ప్రచారం కల్పించాలని, యువ ఓటర్‌ల నమోదుపై దృష్టి సారించాలని సూచించారు. ఓటరుజాబితాలో డూప్లికేట్ ఓట్లు, డెత్, షిఫ్ట్ యిన ఓటర్లు లేకుండా ధృవీకరనించాలని, ఓటరు జాబితా నుండి పేరు తొలగించే సమయంలో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నిబంధనలను పాటించాలని తెలిపారు. జిల్లాలో నూతనంగా మంజూరు చేసిన ఓటర్లకుఓటర్ గుర్తింపు కార్డుడు ముద్రించి అందించాలన్నారు. పోలింగ్ కేంద్రాల వారీగా జనాభా ఓటర్ల నిష్పత్తి, లింగ నిష్పత్తి, ఓటర్లలో యువ ఓటర్ల నమోదుపై దృష్టి సారించి, వారి నిష్పతిపై సమాచారం అందించాలని ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మేర జనాభా ఓటర్ నిష్పత్తి లింగ నిష్పత్తి ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జీ.వీరారెడ్డి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎ.భాస్కరరావు, భువనగిరి ఆర్డీవో అమరేందర్, భువనగిరి మున్సిపల్ కమీషనర్ నాగిరెడ్డి, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరచారి, సూపరింటెండెంట్ రామ్మూర్తి,పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా హరితహారంలో 270 కోట్ల మొక్కలు నాటాం

శనివారం స్వాతంత్ర్యం భారత వజ్రోత్సవాల ముగింపు కార్యక్రమం సందర్భగా రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటే కార్యక్రమాన్ని పురస్కరించుకుని జిల్లాలో 4 లక్షలు మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా భువనగిరి మండలం తుక్కాపూర్ గ్రామంలో జరిగిన మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రిన్సిపల్ సెక్రటరి, భువనగిరి శాసనసభ్యులు పైళ్ళ శేఖర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ టీ.వినయ్‌కృష్ణారెడ్డి ముఖ్యఅతిధులుగా పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ .. ముఖ్యమంత్రి ఆలోచనల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హారితహారం కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టి ఇప్పటి వరకు రూ.270 కోట్ల మొక్కలు నాటడం జరిగిందని, ఈ రోజు రాష్ట్రంలో ఒకేసారి కోటి మొక్కలు నాటుకుంటున్నామని, రాష్ట్రంలో అటవీ శాతం పెరగాలంటే, ప్రజలకు మంచి ఆక్సిజన్ అందాలని ముఖ్యమంత్రి హారతిహారం ప్రవేశపెట్టారని, దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇలాంటి కార్యక్రమం జరగలేదని, ఇంత తక్కువ సమయంలో పచ్చదనం పెరిగిందని, మన చుట్టుపక్కల చూస్తే ఫలితాలు తెలుస్తాయని, రాష్ట్రంలో 7.7 శ్రాతం పచ్చదనం పెరిగిందని, ఇందుకు కారణం హారితహారంకార్యక్రమాలేనని, ఇది నేను చెబుతున్న మాట కాదని, దేశంలో జరిపిన ఫారెస్టు సర్వే ఆఫ్ ఇండియా వారు చెప్పారని, ఒక పద్దతి ప్రకారం జరిగిందని అన్నారు. నిజంగా గ్రామాలలో ఏమేమి వసతులు ఉండాలనే ఆలోచనలతో పల్లెప్రగతి కార్యక్రమాల ద్వారా ఏ గ్రామానికి అవసరమైన మొక్కలను ఆ గ్రామంలోనే నర్సరీ ఏర్పాటుతో పెంచడం, ప్రతి ఊరిలో పల్లె ప్రకతి వనాలు, బృహత్ పల్లె ప్రకృతి వనాల ఏర్పాటు ఏయడం జరిగిందని, ఎక్కడ చూసినా పచ్చదనం కనపడుతుందని, రోడ్ల పక్కన బ్రహ్మాండంగా అవెన్యూ ప్లాంటేషన్ జరుగుతుందని తెలిపారు. రోడ్ల వెంబడి పచ్చదనం చూస్తేనే తెలంగాణ రాష్ట్రంలోనికి ప్రవేశించామని అర్థమవుతున్నట్లు అందరూ చెబుతున్నారని అన్నారు. ఎక్కడ చూసినా చెట్లు తప్ప ఇంకేమీ కనపడడం లేదన్నారు. ఇంటింటా సేకరించిన చెత్తలో డంపింగ్ యార్డులలో వర్మి కంపోస్టు చేయడం వలన గ్రామపంచాయతీలు ఆదాయం సమకూర్చుకుంటున్నాయని, అంతేకాక చెత్త సేకరణ ద్వారా దోమల బాధ ఉండదని, ఇవన్నీ ఆలోచించి ముఖ్యమంత్రి గ్రామాలలో మౌళిక వసతులు పెంచారని, వైకుంఠదామాల ఏర్పాటు, ట్రాక్టర్, ట్యాంకర్స్ ఏర్పాటుతో గ్రామపంచాయతీలలో పర్మినెంట్ మార్పులు వస్తున్నాయని, అందరూ భాగస్వాములు అయితే గ్రామాలు ఇంకా ముందుకెళ్తాయని అన్నారు. ముఖ్యమంత్రి కోటి మొక్కల ఆలోచనను అందరూ పాటించాలని, చెట్ల నాటడం నాటిని వాటిని సంరక్షించడం మన బాధ్యత అన్నారు. విద్యార్థులు ఈ రోజు నాటిన మొక్కలను భవిష్యత్తులో చూస్తే వారికి ఎంతో తృప్తినిస్తాయని అన్నారు. ఇవే కాకుండా ముఖ్యమంత్రి పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టారని, విద్యార్థులు ఇంగ్లీష్‌లో తర్ఫీదు అవుతున్నారని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి, కలెక్టర్ టీ.వినయ్‌కృష్ణారెడ్డిలతో కలిసి తుక్కాపూర్ గ్రామం పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించారు. మొక్కలు నాటే కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జీ.వీరారెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అమరేందర్‌గౌడ్, జిల్లా రైతు సమన్వయ సమితి కన్వీనర్ అమరేందర్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి సీ.హెచ్.కృష్ణారెడ్డి, జిల్లాగ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా అటవీ అధికారి పద్మజారాణి, జిల్లా పంచాయతీ అధికారి సునంద, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో శ్రీనివాసరావు, ఎంపీపీ నరాల నర్మిల, జడ్పీటీసీ బీరు మల్లయ్య, మండల అభివృద్ధి అధికారి నరేందర్‌రెడ్డి, తహసిల్దార్‌లు అంజిరెడ్డి, తుక్కాపూర్ సర్పంచ్ నోముల పద్మ, మహేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, ఎంపీటీసీ మల్లేష్, ప్రజాప్రతినిధులు, అధికారులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని మొక్కలు నాటారు.

# అర్యవైశ్య సంఘ సమావేశాన్ని విజయవంతం చేయాలి

**హాలియా, ప్రభాతవార్త. అగస్టు 26:**

హాలియా మున్సిపాలిటీలోని చైతన్య పంక్షన్ హాల్‌లో అదివారం నిర్వహించే నాగార్జునసాగర్ నియోజకవర్గ అర్యవైశ్య సంఘ సమావేశాన్ని విజయవంతం చేయాలని వీరమళ్ల కృష్ణయ్య పిలుపునిచ్చారు. అదివారం హాలియాలో సమావేవ కరపత్రాలను అవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సమావేశానికి వైశ్య వికాస వేదిక చైర్మన్ డాక్టర్ కాచం సత్య నారాయణ గుప్త హాజరవుతున్నట్లు తెలిపారు. వైశ్య కమీషన్ స్థాపించానలని, ఈడబ్ల్యుఎస్‌లో వర్గీకరణ, వైద్య కార్పోరేషన్ల ఏర్పాటు, జనాభా దామాషా ప్రకారం రాజకీయాల్లో వాటా కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశానికి అర్య వైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్య క్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు మిట్టపల్లి వాసులు జిల్లా



ఉపాధ్యాక్షులు చీదళ్ల లింగయ్య, తేలపోలు శేఖర్, కొండూరు గణేష్, యాదా ఈదయ్య, పాంపాటి శ్రీనివాస్, బచ్చు వెంకన్న, తేలుకుంట్ల రాంబాబు, కొండూరు శోభన్‌బాబు, గౌరు శ్రీనివాస్, బచ్చు సతీష్, శ్రీధర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం

**కోదాడ రూరల్, ఆగస్టు 26 ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకకులు పందిరి నాగిరెడ్డి అన్నారు. శనివారం మన ఊరు మన కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పలు వార్డుల్లో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. తాను కోదాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉన్నానని, ప్రజలందరూ ఆదరించాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో ప్రజలెవరూ సంతోషంగా లేరని గత ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన మోసపూరిత వాగ్దానాలను కరపత్రాలు పంచుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. రైతు, రైతు కూలీల



సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ వారి సంక్షేమానికి పెద్ద పీట వేసిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జల ంధర్, పాషా, రామకోటయ్య, రాజేష్, సాయి, కుమారి, సుజాత, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# హరితాహారం కార్యక్రమంతో రాష్ట్రంలో గ్రీనరీ శాతం పెరిగింది

...ఎమ్మెల్యే రవీంద్రకుమార్

**దేవరకొండ,26ఆగష్టు,ప్రభాతవార్త:**

తెలంగాణ ప్రభుత్వ ఏర్పడిన తరువాత హరితాహారం అనే మహో న్నత కార్యక్రమం నిర్వ హించిం దని, ఈ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన కోటి వృక్షార్జన అద్భుత మైనదని దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. స్వతంత్ర వజ్రోత్స వాల ముగింపు కార్యక్రమంలో భాగంగా శనివారం దేవరకొండ పట్టణంలోని పారెస్టు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే ఎక్కడా లేనివిదంగా సిఎం కెసిఆర్ హరితాహారం కార్యక్రమాన్ని చేపట్టారని, హరితాహారం వల్లే వాతావరణ సమతుల్యం ఏర్పడిందన్నారు. హరితాహారం వల్ల రాష్ట్రంలో గ్రీనరీ శాతం పెరిగిందని, ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రత్యేక దృష్టి సారించడంవల్లే అటవీశాతం పెరిగిందన్నారు. తెలంగాణను ఆకుపచ్చ తెలంగాణగా మార్చిన ఘనత సిఎం కెసిఆర్‌కు దక్కిందన్నారు. తెలంగాణ అన్ని రంగాలలో అభివృధివ్ద సాధించిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ, జెడ్పీటిసి సలహాదరు మారుపాకుల సురేష్‌గౌడ్, వైస్ ఎంపిపి చింతపల్లి సుభాష్, వైస్ చైర్మన్ రహత్ అలీ, నేరేడుగొమ్ము జెడ్పీటిసి కెతావత్ బాలు, పారెస్టు ఆఫీసర్ సర్వేశ్వర్, బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు, ముడవత్ జయప్రకాష్‌నారాయణ, బొద్దికూరా మహాలక్ష్మయ్య, బొడ్డుపల్లి కృష్ణ, పొట్ట మధు, జమీర్, ఎంపిడివో శర్మ, కమీషనర్ వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.



# పబ్బురాజు కనకయ్యకు ఘననివాళులు

**కట్టంగూర్, ఆగస్టు 26 ప్రభాతవార్త**




పోరాటయోధుడు పబ్బురాజు కనకయ్య అని రైతు కూలి పోరాట సమితి నాయకులు పలస యాదగిరి, బొమ్మకంటి కొమరయ్యలు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని దుగినవెల్లిలో కామ్రేడ్ పబ్బురాజు కనకయ్య 36వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన స్మారక స్థూపం వద్ద పలువురు నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా రైతు కూలి పోరాట సమితి నాయకులు పలస యాదగిరి, బొమ్మకంటి కొమరయ్యలు మాట్లాడుతూ కామ్రేడ్ కనకయ్య రైతు కూలీలకు అండగా ఉంటూ ప్రజా పోరాటాలకు నాయకత్వం వహించిన ఆదర్శ కమ్యూనిస్టు అన్నారు. ఈకార్యక్రమంలో మంగ, రామలింగయ్య, వెంకటయ్య, సైదులు, అరుణోదయ సుధాకర్, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# నరసమ్మ పార్ధివ దేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్

**హాలియా, ప్రభాతవార్త. అగస్టు 26:**



హాలియా మున్సిపాలిటీ 10వ వార్డు రెడ్డి కాలనీకి చెందిన కంచోజు జానకిరాములు అమ్మ కంచోజు నరసమ్మ మృతి చెందడంతో హాలియా మున్సి పాలిటీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి శనివారం మృత దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు చింతలచెర్వు రంగమ్మ, కాకునూరి శ్రీనివాస్‌గౌడ్, గుర్రం అమరేందర్‌రెడ్డి, నకిరేకంటి సైదులుమాదిగ, కరెడ్ల నర్సింహా, చలకాని గోవర్ధన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి

**అనంతగిరి, ఆగస్టు 26 ప్రభాతవార్త**



కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని శాంతినగర్ గ్రామంలో శనివారం మొక్కలు నాటారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మా సివ్ ప్లాంటేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అడిష నల్ పిడి సు ందరి కిరణ్‌కుమార్, ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు, అది కారులు పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ పాలకవర్గం, ఎంపిటిసి, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కిట్స్ విద్యార్థినిల క్షేత్ర పర్యటన

**కోదాడ రూరల్, ఆగస్టు 26 ప్రభాతవార్త**



స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ విదా ్యర్థినిలు ఎలక్ట్రికల్ ది ్వతీయ సంవత్స రం విదా ్యర్థినిలు హైద్రాబాద్‌లో క్వాలిటీ మేనేజ్‌మెంట్ సిస్టం కంపెనీని సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా సంస్థ టెక్నికల్ విభాగాధిపతి మహేందర్, ట్రాన్స్ ఫార్మర్ తయారీ, పని విధానం, ఎలక్ట్రికల్ చిన్న విభాగాల తయారీ వాటి అమరిక, పని విధానం తదితర అంశాలను క్లుప్తంగా వివరించారు. ఇలాంటి సందర్శనల వలన విద్యార్థుల్లో ఆచరణాత్మకమైన అవగాహన వస్తుందని కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ గాంధీ, అకాడమిక్ అడ్వయిజర్ పోతుగంటి నాగేశ్వరరావులు తెలిపారు.

# నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి

జడ్పీటిసి తరాల బలరామ్

**కట్టంగూర్, ఆగస్టు 26 ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా జాతీయ రహదారి వెంట నాటిన మొక్కలను సంరక్షించాలని జడ్పీటిసి తరాల బలరామ్ పేర్కొన్నారు. శనివారం తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఒక్క రోజు కోటి మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆయన హైద్రాబాద్-విజయవాడ జాతీయరహదారిపై నాటారు. ఈసందర్భంగా జడ్పీటిసి మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్నందున చురుకుగా మొక్కలను నాటాలన్నారు. ఆయా శాఖలకు కేటాయించిన మొక్కలను నాటేందుకు ప్రాంతాలను గుర్తించాలని సూచించారు. పొలాలగట్లపై ఉద్యాన మొక్కలను నాటేందుకు రైతులను ప్రోత్స హించాలన్నారు. మొక్కల పెంపకంలో నిర్లక్ష్యం చూపొద్దన్నారు. ఎంపిడిఓ పోరెండ్ల సునీత మాట్లాడుతూ మండల పరిధిలోని 22 గ్రామాల్లో జిల్లా అధికారులు నిర్దేశించిన టార్గెట్ 24వేలు కాగా గడిచిన వారం రోజుల్లో 16,500 మొక్కలను నాటామని, శనివారం ఒక్క రోజే ప్రతిష్టాత్మకంగా 7500 మొక్కలను నాటినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్‌డిఓ జె.బి.శైలజ, పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులు, ఎంపిటిసిలు బెల్లి మహాలక్ష్మిసుధాకర్, వీరమల్ల సైదులు, ఎంపిఓ మహ్మద్ అథర్‌ఫర్వేజ్, ఎఫ్‌బిఓ జి.రజిత, మండల వ్యవసాయాధికారి సంకోజు శ్రీనివాస్, ఎపిఎం చౌగోని వినోద, పంచాయతీ కార్యదర్శులు జి.అనిల్, వడ్లకొండ అశోక్, ఎపిఓ కడియం రాంమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణానికి పాటుపడాలి

కోదాడ రూరల్, ఆగస్టు 26 (ప్రభాతవార్త)

ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శనివారం కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా స్థానిక కట్టకొమ్ముగూడెం బైపాస్ వద్ద మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్ప డిన తరువాత హరితహారం అనే మహోన్నత కార్యక్రమాన్ని నిర్వహించిందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రత్యేక దృష్టితో అటవీ శాతం, గ్రీనరీ శాతం ఘనంగా పెరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఆకుపచ్చని రాష్ట్రంగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. తెలం గాణ రాష్ట్రం అన్ని రంగాల్లో కూడా ఎంతో గొప్పగా అభివృద్ధి సాధించిందని ఆయన తెలిపారు. దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణగా తెలంగాణ రాష్ట్రం ఎదగడం గర్వకారణమన్నారు. హరితహార కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. హరితహారం వల్లే వాతావరణ సమతుల్యం ఏర్పడిందన్నారు. సకాలంలో వర్షాలు పడుతూ ప్రజలు పాడిపంటలతో సంతోషంగా ఉన్నారన్నారు. తెలంగాణ కు ముందు చుక్క నీరు లేని పరిస్థితుల నుండి నీరు ఇక చాలు అనే దాకా వచ్చిందన్నారు. ఇదంతా కెసిఆర్ వల్లే సాధ్యం అయిందన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, మహిళలు, స్థానిక ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# కోదాడ వార్త



## బిజెపి గెలుపుకు కృషి

నడిగూడెం, ఆగస్టు 26 (ప్రభాతవార్త)



కోదాడ అసెంబ్లీ ఎన్నికల వ్యవహారాల మహా అభియాన్ కమిటీ కన్వీనర్‌గా వంగవీటి శ్రీనివాసరావును నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గంలో బిజెపి బలోపేతానికి పార్టీ గెలుపుకు కృషి చేస్తానన్నారు. ప్రస్తుతం ఆయన బిజెపి జిల్లా వాణిజ్య సెల్ కన్వీనర్‌గా, పార్లమెంట్ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల పర్యవేక్షణ కమిటీ కన్వీనర్‌గా పనిచేస్తున్నారు. పార్టీ తనపై నమ్మకంతో అసెంబ్లీ న్నికల వ్యవహారాల మహా అభియాన్ కన్వీనర్‌గా నియమించినందున పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులపై నిఘా ఉంచుతానన్నారు. పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేసేలా అభ్యర్థి గెలుపుకు కృషి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.

# దేశాభివృద్ధిలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలి

కోదాడ టౌన్, ఆగస్టు 26 (ప్రభాతవార్త)



ప్రతి పౌరుడు దేశం పట్ల గౌరవంతో భారతదేశాన్ని అభివృద్ధి గల దేశంగా తయారు చేసుకుంటూ దేశ సంప్రదాయాలను కాపాడుతూ దేశ సమైక్యత, సమగ్రతను కాపాడుకోవాలని కెఆర్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ రేపాల శ్రీనివాసరావు, రేడియో గురు 90.4 ఎఫ్ఎం ఫౌండర్ బాదె రాము, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వేముల వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం స్థానిక కెఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రేడియో గురు, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నా భూమి - నా దేశం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆజాదీకా అమృత్ మహోత్సవంలో భారత ప్రధాని మోదీ పిలుపు మేరకు మినిస్ట్రీ ఆఫ్ కల్చర్, కమ్యూనిటీ రేడియో అసోసియేషన్ ఆఫ్ ఇండియా సారథ్యంలో చేపట్టిన కార్య క్రమంలో వారు పాల్గొని మాట్లా డారు. దేశాన్ని రక్షించే ప్రతి ఒక్కరినీ దేశ పౌరులు గౌర వించాలని, 2047 వరకు దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రతి పౌరుడు భాగ స్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రేడియో గురు వా ఖ్యాతలు కోట రాము, హసీనా, అధ్యాపకులు శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, ఆర్. గురవయ్య, వాసు, ప్రభాకర్‌రెడ్డి, యాదగిరి, బల భీమారావు, రాజేష్‌శర్మ, సైదులు, గోపికృష్ణ, సుజాత, చంద్రశేఖర్, జ్యోతి, మమత, విద్యార్థులు పాల్గొన్నారు.

## అనురాగ్ ఫార్మసీ కళాశాలలో మెగా జాబ్‌మేళా

అనంతగిరి, ఆగస్టు 26 (ప్రభాతవార్త)



మండల కేంద్రంలోని అనురాగ్ ఫార్మసీ కళాశాలలో శనివారం హెటిరో ఫార్మా కంపెనీ వారు ఫార్మసీ విద్యార్థులకు మెగా జాబ్‌మేళా నిర్వ హించారు. ఈ జాబ్‌మేళాను కంపెనీ హెచ్ఆర్ విభాగాధిపతి జైపాల్‌రెడ్డి, ప్రవీణ్, దుర్గాప్రసాద్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు. పలు కళాశాలలకు చెందిన 200 మంది విద్యార్థులు పాల్గొని వ్రాత పరీక్ష, ముఖాముఖి ఇంట ర్వ్యూ నిర్వహించి 74 మందిని ఎంపిక చేశామని వారు తెలిపారు. ఎంపికైన వారికి రూ. 3 లక్షలు వార్షిక వేతనం ఉంటుందని, ఎంపికైన వారు హైదరాబాద్‌లోని తమ కంపెనీలో విధులు నిర ్వర్తించాలన్నారు. ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చిన్నఈశ్వరయ్య మాట్లాడుతూ మంచి క్రమశిక్షణతో ఉద్యోగ విధులను నిర్వర్తించి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఈ మేళాలో ఎంపికైన వారిని కళాశాల కరస్పాండెంట్, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి చరవాణి ద్వారా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళా శాల టిపిఓ విద్యాసాగర్ మెగా జాబ్‌మేళా కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## ప్రతి ఒక్కరు భాధ్యతగా మొక్కలు నాటాలి

కోదాడ రూరల్, ఆగస్టు 26 (ప్రభాతవార్త)

ప్రతి ఒక్కరు తమ వంతు సామాజిక భాధ్యతగా మొక్కలు నాటి వాటి సంరక్షణ భాధ్యతలు చేపట్టాలని ఎంపిపి చింతా కవిత రాధారెడ్డి పేర్కొ న్నారు. శనివారం మండల పరిధిలోని గుడిబండ రైతు వేదిక ఆవరణలో కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా ఆమె మొక్కలు నాటారు. ఈ సందర్భ ంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా కోటి వృక్షార్చన కార్యమానికి శ్రీకారం చుట్టడంతో పాటు ఉద్యమంలా హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విరివిగా అడవులు పెంచి ఆకుపచ్చ తెలంగాణ రాష్ట్ర సాధన దిశగా అడుగులు వేస్తుందన్నారు. సీఎం కెసిఆర్ దార్శనికతతో అడవులు పెంచి హరిత తెలంగాణ సాధిస్తున్నారని, ప్రతి ఒక్కరు సామాజిక భాధ్యత కలిగి మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని, లక్ష్య సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో విజయశ్రీ, ఎపీవో తానియా, కార్యదర్శి ఫాతిమా, వార్డు సభ్యులు ఆత్మూరి శేషు, సురేష్, మండల మహిళా అధ్యక్షురాలు నర్సింగోజు గీత, గ్రామశాఖ అధ్యక్షులు మహ్మద్ సలీం, గ్రామపంచాయితీ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

కోదాడ టౌన్, ఆగస్టు 26 (ప్రభాతవార్త)



విద్యార్థి దశ నుండే ఉన్నత లక్ష్యాలను ఏర్పర్చుకుని జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని పట్టణ ఎస్ఐ యాదవేంద్రరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని పబ్లిక్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనలో భాగంగా విద్యార్థులకు క్విజ్ పోటీలోల విజేతలుగా నిలిచిన వారికి బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో రాణించి తమపై తల్లిదండ్రులు పెట్టుకున్న కలలను నెరవేర్చాలన్నారు. అనంతరం అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మేకల వెంకట్రావ్, తీగల కరుణాకర్, రహీం, పోటు రంగారావు, తిరుమలగిరి రాధాకృష్ణ, శ్రీనివాసరెడ్డి, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రెస్‌క్లబ్ జిల్లా అధ్యక్షుడు అంజన్‌గౌడ్ జన్మదిన వేడుకలు

అనంతగిరి, ఆగస్టు 26 (ప్రభాతవార్త)



జిల్లా ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కారింగుల అంజన్‌గౌడ్ జన్మదిన వేడుకల్లో భాగంగా ముందస్తుగా మండల పరిధిలోని చనుపల్లి గ్రామంలో శనివారం పాఠశాల విద్యార్థుల మధ్య ఘనంగా నిర్వహించారు. చిన్నారులతో కేక్ కట్ చేయించి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అనంతగిరి మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు గుడిమెట్ల రామకృష్ణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విలేకరులకు ఎల్లప్పుడూ అండగా ఉంటున్న వ్యక్తి అంజన్‌గౌడ్ అని పేర్కొ న్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తు న్నారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుమ్మరి గురవయ్య, ఉపసర్పంచ్ గరిడేపల్లి సైదులు, పాఠశాల ఛైర్మన్, ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి గరిడేపల్లి రాము, ఉపాధ్యక్షుడు బెల్లంకొండ సతీష్, బాణోతు సతీష్, కోశాధికారి మణికంఠ, అనిల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి

నడిగూడెం, ఆగస్టు 26 (ప్రభాతవార్త)



కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన నడిగూడెం, చుట్టుపక్కల గ్రామాల్లో శనివారం మొక్కలు నాటారు. ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో, విద్యా సంస్థల్లో, గ్రామపంచాయితీ కార్యాలయాల్లో మొక్కలు నాటారు. మండలానికి 16500 మొక్కలు లక్ష్యంగా నిర్ణయించగా అన్ని గ్రామాల్లో మొక్కలు నాటిన అనంతరం ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు మాట్లాడారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత హరితహారాన్ని ఒక ఉద్యమంగా చేపట్టిందన్నారు. తెలంగాణను గ్రీనరీగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కు దక్కుతుందన్నారు. మొక్కల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. హరితహారంతో రాష్ట్రంలో 7.7 శాతం గ్రీనరీ పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు గడ్డం నాగలక్ష్మి మల్లేష్‌యాదవ్, దేవబత్తిని వెంకటనర్సయ్య, ఎంపీవో లింగారెడ్డి, ఏపీవో నగేష్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

**- బిఆర్ఎస్ పార్టీ ప్రజలలో పూర్తి వ్యతిరేకత**

**- ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

*హుజూర్‌నగర్‌టౌన్ ఆగస్ట్ 26 ప్రభాతవార్త*

తెలంగాణలో రానున్న అసెంబ్లీ ఎన్నికలలో మెజార్టీ స్థానాలు గెలుచుకొని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని నల్లగొండ పార్లమెంట్ సభ్యులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం హుజూర్‌నగర్ పట్టణంలోని ఇందిరాభవన్‌లో స్థానిక పార్టీ నాయకులతో సమావేశం అనంతరం ఉత్తమ్ మీడియాతో మాట్లాడారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 అసెంబ్లీ స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందన్నారు. అదేవిధంగా హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు 50వేల మెజార్టీపైగా సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. తమకున్న అంచనా ప్రకారం నవంబర్ 30నపోలింగ్ జరగనుందని, అక్టోబర్ 6న షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉందన్నారు. ప్రస్తుత బిఆర్ఎస్ పట్ల ప్రజల్లో ఉన్న వ్యతిరేకత కంటే.. ఆపార్టీ ఎమ్మెల్యేలపై 100 రెట్లు ఎక్కువగా ఉందన్నారు. మునిసిపాలిటీలకు సిఎం ప్రకటించిన రూ.25కోట్లు కౌన్సిల్ తీర్మానం ద్వారా పనులకు మంజూరు చేయాలన్నారు. సాగర్ ఎడమ కాలువ ద్వారా ఆయకట్టు పరిధి లోని పొలాలకు నీటిని విడుదల చేయాలన్నారు. ఈ సమావేశంలో ఐఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్, తన్నీరు మల్లికార్జున్, మోతీలాల్ నాయక్, భూక్య గోపాల్‌నాయక్, కొనతం వెంకటరెడ్డి, మంజు నాయక్, కుక్కడపు మహేష్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించాలి

*సూర్యాపేట రూరల్, ఆగస్టు 26 ప్రభాతవార్త*

పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించాలని డిజిపి అంజనీకుమార్ పేర్కొన్నారు. శనివారం హైద్రాబాద్ నుండి జిల్లా పోలీస్ అధికారులు, కమీషనర్ల తో ఏర్పాటు చేసిన నెలవారీ సమీక్షా సమావేశాన్ని వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. పెండింగ్ కేసులు, సైబర్ నేరాలు, ఎన్నికల సన్నాహాలు, నేషనల్ లోక్ అదాలత్ నిర్వహణ, కమ్యూనిటీ కార్యక్రమాలు, పోలీస్ పని విభాగాల నిర్వహణ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ముందస్తు ప్రణాళికతో పనిచేసూస్త ముందుకు వెళ్తున్నామని వివరించారు. పని విభాగాల నిర్వహణను కొనసాగిస్తామని, అన్ని విభాగాల్లో ప్రథమ స్థానంలో నిలిచే విధంగా జిల్లా పోలీస్ శాఖ మరింత ప్రణాళికతో పనిచేస్తుందని తెలిపారు. పనివిభాగాలను మరింత సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తున్నామనా, పోలీస్ స్టేషన్ల నందు కేసులు, దస్త్రాలు పెండింగ్ లేకుండా పనిచేస్తున్నామని తెలిపారు. సిబ్బంది ఎప్పటికప్పుడు శిక్షణ పొందుతూ నాణ్యతతో కూడిన పారదర్శకమైన సేవలు అందిస్తున్నారని తెలిపారు. గత సంవత్సర కాలంగా పలు పోలీస్ పని విభాగాల్లో జిల్లా ప్రథమ స్థానంలో నిలుస్తుందని ఈ సారి పది పనివిభాగాల నందు ప్రథమ స్థానంలో ఉండడం సిబ్బంది పనితీరుకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, డిఎస్పీలు నాగభూషణం, ప్రకాష్, రవి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# వట్టె జానయ్యపై కేసు నమోదు

*సూర్యాపేట రూరల్, ఆగస్టు 26 ప్రభాతవార్త*

నల్లగొండ డిసిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్యపై కేసు నమోదు చేసినటుల ఎస్ఐ సాయిరాం తెలిపారు. వివరాల్లోకి వెళితే గాంధీనగర్‌కు చెందిన బుచ్చిరాములుకు చెందిన సర్వే నెంబర్ 337, 338, 339లో 30 కుంటల భూమిని ఆక్రమించి దౌర్జన్యంగా ఫంక్షన్ హాల్ నిర్మిస్తుండగా ప్రశ్నిస్తే చంపుతామని బెదిరించాడని బాధితుడు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అదే విధంగా రామారం గ్రామానికి చెందిన పాలవరపు వేణుకు సంబంధించిన భూమిని వజ్ర వెంచర్‌లో కలుపుకుని దాదులకు పాల్పడ్డాడని, తుంగతుర్తి నియోజకవర్గానికి చెందిన యలగందుల సంజీవ వరూధిని నగర్‌లో రెండు ప్లాట్లు విక్రయించగా కొన్నాళ్ల తరువాత ప్లాట్లు లేవని జానయ్య బెదిరించి కబ్జా చేసినట్లు ఫిర్యాధు చేశారని తెలిపారు. అదే విధంగా శ్రీరామోజు వెంకటేశ్వర్లు, శ్రీనివాసాచారిలకు పిల్లలమర్రి రెవిన్యూ శివారులో సర్వే నెంబర్ 481లో ఉన్న భూమిని కలుపుకుని వెంచర్ చేసి వాటర్ ట్యాంకు నిర్మించారని, బాలెంల గ్రామానికి చెందిన వల్లెం శేఖర్, సూర్యాపేట పట్టణానికి చెందిన పెండెం కృష్ణలు ఫిర్యాధులు చేసినట్లు తెలిపారు. బాధితుల ఫిర్యాధు మేరకు వట్టె జానయ్య యాదవ్‌పై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సాయిరాం తెలిపారు.

## సర్పంచ్‌ను పరామర్శించిన వేముల వీరేశం

*నార్కట్‌పల్లి, ఆగస్టు 26 ప్రభాతవార్త*

మండలంలోని మాధవ యడవెల్లి గ్రామ సర్పంచ్ సామ నరేందర్ రెడ్డి నాయనమ్మ సామ అంజమ్మ ఇటీవలి అనారోగ్యంతో మృతి చెందగా ఆమె దశదిన కర్మకు మాజీ శాసన సభ్యులు వేముల వీరేశం శనివారం కార్యక్రమానికి హాజరయి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని తెలిపారు.

## పశు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*తుర్కపల్లి ప్రభాతవార్త:*

పశు వైద్య శిబిరాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిటీసీ బోళ్ళ కనక లక్ష్మి అన్నారు. శనివారం తుర్కపల్లి మండలం గంధమల గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ వైద్య శిబిరాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనార్దన్, డాక్టర్ శ్రీనివాసరావు, పశు వైద్య సిబ్బంది శేఖర్, రాఘవేందర్, నంశుద్దీన్, మదర్ డైరీ చైర్మన్ సాప కృష్ణయ్య, సిరిగిర కనకయ్య, గోపాలమిత్ర, గోపాలమిత్ర రైతుల సద్వినియోగం పాల్గొన్నారు.

## పారదర్శకంగా ఓటరు జాబితా రూపకల్పనకు చర్యలు తీసుకోవాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్**

*ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:*



పారదర్శకంగా ఓటరు జాబితా రూపకల్పనకు చర్యలు తీసుకోవాలి: రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. శనివారం హైద్రాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్ రాజ్, రాష్ట్ర జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్, ఇతర రాష్ట్రస్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసన సభకు జరగబోయే సాధారణ ఎన్నికలపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. మనరాష్ట్రంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ, పోలింగ్ కేంద్రాల ధ్రువీకరణ, అసెంబ్లీ నియోజకవర్గాలలో ఓటింగ్ టర్న్ అవుట్ పెంపుకు తీసుకోవాల్సిన చర్యలు, నూతన ఓటర్ల నమోదు, ఓటర్ల జాబితాలో లింగ నిష్పత్తి, జనాభా ఓటర్ల నిష్పత్తి తదితర అంశాలపై రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ జిల్లా కలెక్టర్‌లకు పలు సూచనలు చేశారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్, అధనపు కలెక్టర్‌లు హేమంత్ కేశవ్ పాటిల్, జె.శ్రీనివాస్, ఆర్‌డిఓలు రవి (నల్లగొండ) శ్రీరాములు (దేవరకొండ)లు పాల్గొన్నారు.

## ఇస్లావత్ పిలుకు బావోజీ మృతి బాధాకరం

**....ఎమ్మెల్యే రవీంద్రకుమార్**

*దేవరకొండ,26,ఆగస్టు,ప్రభాతవార్త:*

దేవరకొండ మండలం దుబ్బ తండా గ్రామపంచాయతీలో శ్రీమాతృసాద్ దేవాలయ పూజారి ఇస్లావత్ పిలుకు బావోజీ మృతి బాధాకరం అని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.శనివారం దుబ్బతండాలో పిలుకు బావోజీ మతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు.ఆయన వెంకట జెడ్పీటిసి సహహాదారుడు మారుపాకుల సురేష్‌గౌడ్,జెడ్పీటిసి కేతావత్ బాలు, వైస్ ఎంపిపి చింతపల్లి సుభాష్, సర్పంచుల ఫోరంఅధ్యక్షుడు నేనావత్ శ్రీను, ఇస్లావత్ లక్ష్మణ్, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ,పవన్,తదితరులు ఉన్నారు.

## ఓటరు నమోదు పకడ్బందీగా చేపట్టాలి

**....కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్**

*చింతపల్లి,26ఆగస్టు,ప్రభాతవార్త:*



చింతపల్లి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో పోలింగ్ బూత్‌లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్ శనివారం తనిఖీ చేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి కావల్సిన సమాచారాన్ని ఇవ్వాలని ,ఓటరు నమోదులో మార్పులు, చేర్పులు ఏమైనా ఉంటే సంబందిత ఫారం ద్వారా ధరఖాస్తు చేసుకోవాలని గ్రామాలలో చనిపోయిన ఓటర్ల వివరాలను సేకరించి విచారించి తొలగించాలని, బూత్ లెవల్ అధికారులకు కలెక్టర్ సూచించారు.అనంతరం చింతపల్లి సాయిసన్నిధి సాయిబాబా దేవాలయంలో స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఆలయకమిటి చైర్మన్ మంచికంటి ధనుంజయ కలెక్టర్‌కు ఘనస్వాగతం పలికి శాలువాతో సత్కరించి సాయిబాబా చిత్రపటాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, నాయకులు, పాల్గొన్నారు.

## హరితహారం మహోన్నత కార్యక్రమం

*చిట్యాల, ఆగస్టు 26 ప్రభాతవార్త*



స్వాతంత్ర్య వజ్రోత్సవాల ముగింపు సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీలో 2 వేల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన హరితహారం ఒక మహోన్నతమైన కార్యక్రమాన్ని కొనియాడారు. మున్సిపాలిటీలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, కమీషనర్ రామ్‌దుర్గారెడ్డి, కౌన్సిలర్లు కోనేటి కృష్ణ, బెల్లి సత్తయ్య, సిలివేరు మౌనిక శేఖర్, పాటి మాధవరెడ్డి, రుద్రవరం యాదయ్య, వనమా వెంకటేశ్వర్లు, పొన్నం లక్ష్మయ్య, జయారపు శివప్రసాద్:, జానయ్య, భిక్షంరెడ్డి, శీలా సత్యనారాయణ, జిట్టా చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఉపాధ్యాయులను క్రమబద్ధీకరించాలి

*చిట్యాల, ఆగస్టు 26 ప్రభాతవార్త*



ఒప్పంద పద్దతిలో గత 30 సంవత్సరాలుగా పనిచేస్తున్న 760 మంది ప్రత్యేక ఉపాధ్యాయులను క్రమబద్ధీకరించాలని తెలంగాణ ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ టీచర్స్ అసోసియేషన్ ముఖ్య సలహాదారుడు బోయపల్లి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మిగిలిన పోస్టులను జిల్లా నియామక కమిటీ ద్వారా భర్తీ చేయాలని విద్యాశాఖ సెక్రటరీ వాకాటి కరుణ, సంచాలకులు దేవసేనలకు వినతిపత్రం అందజేశారు.

## బిజెపి నుండి సస్పెన్షన్

*నార్కట్‌పల్లి, ఆగస్టు 26 ప్రభాతవార్త*



భారతీయ జనతా పార్టీ మండల శాఖ నుండి అక్కెనపల్లి కార్యకర్తలయిన మేడిపల్లి నాగరాజు, దేవరకొండ ఉపేంద్ర చారి. శ్రావణ్ , కోణం సత్యం అనబడే వ్యక్తులు పార్టీ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రవర్తించినందుకుగాను వారిని పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు కొరివి శంకర్ ప్రకటించారు.ఇకపై వారికి పార్టీకి ఎటువంటి సంబంధం లేదని ఆయన తెలియజేశారు.కార్యక్రమంలో జిల్లా దళిత మోర్చా కార్యదర్శి చేపూరి రాజు, నియోజకవర్గ యువమోర్చా కన్వీనర్ నడింపల్లి శ్రవణ్ కుమార్, బూత్ అధ్యక్షులు అంతటి రవి, పాలకూరి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణకు కోటి మొక్కల హారం వేడుకలు





*చౌటుప్పల్, ఆగస్టు 26 ప్రభాతవార్త*

స్వాతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా తెలంగాణకు కోటి మొక్కల హారం కార్యక్రమంలో భాగంగా చౌటుప్పల్ మున్సిపాలిటీలో చేపట్టిన 15 వేల మొక్కల పెంపకం కార్యక్రమాన్ని శని వారం చౌటుప్పల్‌లో ఉత్సవ వేడుకల్లా నిర్వ హించారు. చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అద్యక్షతన వలిగొండ రోడ్డులో గల జయభూమి వెంచర్‌లో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే వేడుకల్లో ముఖ్య అతిధిగా స్థానిక ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి హాజరై మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి అడవుల శాతం తక్కువగా ఉన్నాయని విరివిగా మొక్కలు నాటేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుని ముందుకు సాగుతున్నారన్నారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో, ఏ ప్రభుత్వాలు చేయని విధంగా రాష్ట్ర బడ్జెట్‌లో 10 శాతం నిధులు కేవలం హరితహారంకు కేటాయించిన మహోన్నత వ్యక్తి సిఎం కేసిఆర్ అన్నారు. మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు మాట్లాడుతూ గత ఐదేళ్లుగా చౌటుప్పల్ మున్సిపాలిటీలో విరివిగా మొక్కలు నాటడం జరిగిం దన్నారు. మొక్కలు నాటే విషయంలో ప్రభుత్వం ఏ లక్ష్యం ఇచ్చినా అనతి కాలంలో పూర్తి చేసేలా మున్సిపాలిటీ పాలకవర్గం నిరంతరం పాటుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ జగన్నాధరావు, సిపిఓ నాయక్, మున్సిపల్ కమిషనర్ ఎస్.భాస్కర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, గ్రంధాలయ చైర్మన్ ఊడుగు మల్లేశంగౌడ్, కౌన్సిలర్లు కొరగోని లింగస్వామి, బండమీది మల్లేశం, గోపగోని లక్ష్మణ్‌గౌడ్, ఆలె నాగరాజు, కొయ్యడ సైదులుగౌడ్, సుల్తాన్ రాజు, దండ అరుణ్‌కుమార్, బొడిగె బాలక్రిష్ణ, తాడూరి పరమేష్, కామిశెట్టి భాస్కర్‌గుప్తా, బత్తుల స్వామి, ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, కానుగు వెంకటయ్య, ఎండి.ఖలీల్, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, పోలోజు శ్రీనివాసచారి, పస్తం గంగరాములు, ఊడుగు రమేష్, మునుకుంట్ల సత్య నారాయణ గౌడ్, కానుగు శేఖర్, ట్రినిటీ పాఠశాల ప్రిన్సిపల్ మంజుల, చైర్మన్ కెవిబి.కృష్ణారావు, తదితరులున్నారు. కాగా అనంతరం పట్టణంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే కూసు కుంట్ల ప్రభార్‌రెడ్డి సందర్శించి పరి శీలించారు. పనులను వేగవంతంగా చేపట్టాలని సూచించారు.

# హరిత తెలంగాణే ప్రభుత్వం లక్ష్యం

### ... కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి

*చింతపల్లి,26ఆగష్టు,ప్రభాతవార్త:*

చరిత్రలో నిలిచేలా హరితాహారం కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతుందని ,హరిత తెలంగాణే లక్ష్యం అని నల్లగొండ జిల్లా మహిళాశిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటి చైర్మన్ ,చింతపల్లి జెడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం స్వతంత్ర భారత వజ్రోత్సవాల ముగింపు సందర్భంగా చింతపల్లి మండలం వింజమూరు గ్రామంలో ఏర్పాటు చేసిన హరితాహారం కార్యక్రమంలో ఆమె మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత హరితాహారం అనే మహోన్నత కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వ హిస్తుంద న్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రత్యేక దృష్టితో తెలంగాణలో అటవీశాతం, గ్రీనరీ శాతం ఘనంగాపెరిగిందన్నారు. రాష్ట్రాన్ని ఆకుపచ్చ రాష్ట్రంగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌దిఅని, తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో ఎంతో గొప్ప అభివృద్ధిని సాధించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొండూరు భవాని పవన్ కుమార్, స్థానిక సర్పంచ్ దండేటికార్ లలితాబాయి



మోహన్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు దండేటికార్ మోహన్, దండేకార్ ప్రసాద్, వాంకుడవత్ చందర్, రమావత్ బిచ్చునాయక్, ఆరెకంటి జంగయ్య, మునుకుంట్ల నర్సింహ, భిక్షం, సిమర్ల శ్రీను యాదవ్, ఆరెకంటి మురళి, ఎంపివో వెంకన్న, ఏపిఓ శౌరిరెడ్డి, ఏఈవో మధు, వార్డు సభ్యులు, ప్రజలు, తదితరులు ,పాల్గొన్నారు.

## నారాయణపురంలో కోటి వృక్షార్చన వేడుకలు

*సంస్థాన్‌నారాయణపురం, ఆగస్టు 26 ప్రభాతవార్త*



భారత స్వాతంత్ర వజ్రోత్సవ వేడుల ముగింపు సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా నారాయణ పురంలో చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిధిగా ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందం రెడ్డి, జెడ్పీటిసి వీరమల్ల భానుమతి వెంకటేశంగౌడ్‌లు హాజరయ్యారు. నారాయణపురం, గుడిమల్కాపురం గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచులు, శ్రీహరి, మన్నె పుష్పలత చిత్రసేనారెడ్డిల ఆద్వర్యంలో చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమాల్లో ఎంపిడిఓ కె.నరసింహారావు, ఎంపిఓ ప్రశాంతి, కార్యదర్శులు, ఎంపిటిసిలు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులకు క్రమబద్ధీకరణ పత్రాల అందజేత

*కట్టంగూర్, ఆగస్టు 26 ప్రభాతవార్త*



మండలంలో క్రమబద్ధీకరణ అయిన పంచాయతీ కార్యదర్శుల ఉత్తర్వులను శనివారం ఎంపిడిఓ పోరెండ్ల సునీత ఆయా గ్రామాలకు చెందిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు అందజేశారు. ఈసందర్భంగా ఎంపిడిఓ పోరెండ్ల సునీత మాట్లాడుతూ క్రమబద్ధీకరణ అయిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఆయా గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతోపాటు ప్రభుత్వం చేపట్టే పనులను విజయవంతం చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి మహ్మద్ అథర్ ఫర్వేజ్, సూపరింటెండెంట్ చింతమల్ల చలపతి, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు వీపూరి రవీందర్, కర్నాటి సుష్మ, తన్వీ, సంధ్య, అనిల్, వెంకటేశ్, రేణుక తదితరులు ఉన్నారు.




## ఉచిత శిక్షణ కొరకు యువతీ యువకుల నుండి దరఖాస్తులు ఆహ్వానం

*ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:*

తెలంగాణ రాష్ట్ర మైనార్టీ స్టడీ సర్కిల్ మైనార్టీస్ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని మైనార్టీ విద్యార్థిని విద్యార్థులకు గ్రూప్ 2 ఉద్యోగ నియామకాలకు ఉచిత శిక్షణ కొరకు యువతీ యువకుల నుండి దరఖాస్తులు కోరనైనది. నల్లగొండ పట్టణంలో శిక్షణ ఇవ్వబడుతుంది. కావున ఆసక్తి మరియు అర్హత కలిగిన విద్యార్థిని, విద్యార్థులు తమ దరఖాస్తులు జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ కార్యాలయం కలెక్టరేట్ కాంప్లెక్స్ నల్లగొండ నందు తేది 30.08.2023 సాయంత్రం 5 గంటలలోపు సంప్రదించవలసిందిగా కోరనైనది. మరిన్ని వివరాలకు జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ కార్యాలయం ఫోన్ నెంబర్ 9494345471, 7981196060ను సంప్రదించగలరు.

## యాదవ సంఘం భవన నిర్మాణానికి స్థలం కేటాయింపు

*బీబీనగర్, ఆగస్టు 26 ప్రభాతవార్త*



యాదవ సంఘం భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరుతూ శ్రీ కృష్ణ యాదవ సంఘం అధ్యక్షులు గండు సబ్బయ్య యాదవ్ ఆద్వర్యంలో శనివారం భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యర్కల సుధాకర్ గౌడ్‌తో పాటు యాదవ సంఘం నాయకులు బింగి జంగయ్య, శ్రీహరి, పర్వతం రాజు, కొమురయ్య, స్వామి, బాలయ్య, రాములు, నాగరాజు, వీరమల్లేశం, మేకల రామాంజనేయులు తదితరులున్నారు.

## అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపుఖాయం

### ....ఎమ్మెల్యే రవీంద్రకుమార్

*దేవరకొండ,26ఆగష్టు,ప్రభాతవార్త:*

అసెంబ్లీ ఎన్నికల్లో మూడోసారి బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయం అని దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చింతపల్లి మండలం బాలాజి తండాకు చెందిన మాజి సర్పంచ్ కిషన్ నాయక్‌తోపాటు 50మంది ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరినవారికి ఎమ్మెల్యే గులాబి కండువాలు పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలో ఎన్నడూ లేనివిదంగా అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌ది అని,దేశంలో ఎక్కడా లేనివిదంగా అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నారు.ప్రజలు కెసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి మండలపార్టీ అధ్యక్షులుదొంతం చంద్రశేఖర్‌రెడ్డి, రైతుబంధు అధ్యక్షులు విద్యాసాగర్‌రావు, మార్కెట్‌కమిటి వైస్ చైర్మన్ గోపిడి కృష్ణారెడ్డి,సర్పంచుల ఫోరం అధ్యక్షులు గుర్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి వింజమూరి రవి, దండెటికార్ ప్రసాద్, చంద్రయ్య, జంగయ్య, బాలాజి, తదితరులు పాల్గొన్నారు.



# రూ.1,13,000 ఆర్థిక సహాయం అందజేసిన
# బిజిఆర్ ఫౌండేషన్ చైర్మన్ నేత గంగాధర్‌రావు

***నకిరేకల్,ఆగస్టు 26 ప్రభాతవార్త :***

నకిరేకల్ మండలం మంగళపల్లి గ్రామంలో పలువురు బాధితులకు బిజిఆర్ ఫౌండేషన్ చైర్మన్ బచ్చుపల్లి గంగాధర్‌రావు శనివారం ఒక్కరోజే రూ.1,13,000 ఆర్థిక సహాయం అందజేశారు. మంగళపల్లి గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న షేక్ సయ్యద్‌కు రూ.10వేలు, బొస్క ముత్తయ్యకు రూ.10వేలు, నిమ్మల బిక్షంకు రూ.10వేలు, బొల్లేద్దు రత్నయ్యకు రూ.10వేలు, చిలుముల యల్లమ్మకు రూ.10వేలు, కందికంటి మైరామయ్యకు రూ.5వేలు, కందికంటి సోమయ్యకు రూ.5వేలు, కందికంటి వెంకులుకు రూ.5వేలు, అయితగోని గురువయ్యకు రూ.5వేలు, అబ్బగోని లక్ష్మికి రూ.5వేలు, గాదరి సైదమ్మకు రూ.5వేలు, దోరెపల్లి క్రిష్ణకు రూ.5వేలు, మాచర్ల వెంకన్నకు రూ.5వేలు, గొడ్డేటి సైదులు మరణించగా ఆయన కుటుంబీకులకు రూ.10వేలు, గ్రామంలో వృద్ధులకు నిత్యవసర వస్తువులకు, మందులు కొనుగోలుకు రూ.8వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో చింతల శ్రీను, పొలగోని రాములు,



గునగంటి సురేష్, బొల్లేద్దు లక్ష్మయ్య, కందికంటి రమేష్, తుమ్మల నగేష్, కల్లెం ఈదయ్య, షేక్ మున్నీర్, తుమ్మల క్రిష్ణ, కందికంటి యల్లయ్య, చిలుముల శ్రీను తదితరులు ఉన్నారు.

# ప్రపంచానికే ఆదర్శం తెలంగాణ హరితహారం

***నార్కట్‌పల్లి, ఆగస్టు 26 ప్రభాతవార్త***

ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న తెలంగాణ హరిత హారం కార్యక్రమం ద్వారా అసాధారణ వాతావరణ పరిస్థితులు సాధారణంగ ఆమారు తున్నాయని ఇది అందరికీ ఆదర్శం అని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. శనివారం స్వతంత్ర భారత వజ్రోత్సవాల ముగింపు సందర్భంగా మండలంలోని కొండపాక గూడెం గ్రామంలోని సంపద వనాల ప్లాంటేషన్ నందు కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా ఆయన మొక్కలనను నాటి మాట్లాడారు. హరిత హారం కార్యక్రమంలో భాగంగా కోటివృక్షార చ్న కార్యక్రమం అద్భుత మైనదని, వాతావరణ



సమతుల్యం, సకాలంలో వర్షాలు, గ్రీనరీ పెరుగు దలకు కారణం మయిన హరితహారం కార్యక్రమాన్ని ఎంతో ముందు చూపుతో అమలు చేసిన కేసీఆర్ అందరికీ ఆదర్శవంతులని ఆయన అన్నారు. ప్రతీ ఒక్కరూ ఈ కార్య్ర కమంలో పాల్గొని మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, ఎంపిడిఓ యాదగిరి, ఎంపిటిసి మేకల రాజిరెడ్డి, కొండపాకగూడెం గ్రామ సర్పంచ్ కొమ్మనబోయిన మల్లేష్, గ్రామపంచాయితీ సభ్యులు, మండల ప్రత్యేక అధికారి వెంకయ్య, డిఆర్‌డిఏ ఏపిడి , ఇతర మండలస్థాయి అధికారులు, మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి , గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# సమయపాలన , సమగ్ర ప్రణాళిక ద్వారానే ఒత్తిడిపై విజయం

***నార్కట్‌పల్లి, ఆగస్టు 26 ప్రభాతవార్త***

జీవితంలో అత్యంత విలువైన సమయ పాలన మరియు సమగ్ర ప్రణాళిక , వైఖరి ద్వారా నాణ్యమైన సేవలను అందించగలమని మహాత్మాగాంధి విశ్వ విద్యాలయం ఓఎస్‌డి ప్రొ॥అలువాల రవి, ఎస్‌బిఐ రీజనల్ మేనేజర్ మొహమ్మద్ అలీముద్దీన్‌లు అన్నారు. శనివారం విశ్వవిద్యాలయం బ్యాంకింగ్ చైర్ ఆధ్వర్యంలో పని ప్రదేశాలలో సమయ పాలన, పని ఒత్తిడి అనే అంశంపై ఎస్‌బిఐ సిబ్బందికి నిర్వహించిన కార్యశాలను వారు ప్రారంభించి మాట్లాడారు. పని ఒత్తిడి కారణంగా బ్యాంకర్లు అనేక మానసిక శారీరిక రుగ్మతల బారిన పడుతున్నారని, ప్రణాళికా బద్ధంగా సాంకేతికతను ఉపయోగిస్తూ ఒత్తిడిని అధిగమించి పౌరులకు సేవలందించాలని సూచించారు. మారుతున్న జీవన శైలి అనేక ఒత్తిడిలకు గురిచేస్తున్న దృష్ట్యా



అది. గమించే అంశాలను అధ్యయనం చేసి నిత్య జీవితంలో మార్పుల ద్వారా పురో గమించాలని సూచించారు. కార్యశాలలో పాల్గొన్న ప్రొఫెసర్లు వివిధ అంశాలపై ప్రసంగించి అవసరమైన సూచనలు చేశారు. కార్యక్రమంలో డా॥ఎం. శ్రీలక్ష్మి, చకిలం ఫణి కుమార్, డా॥ఆకుల రవి, డా॥మారం వెంకట రమణారెడ్డి, ఇతర అధ్యాపకులు, ఎస్‌బిఐ శాఖల మేనేజర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# గడప గడపకు బిఎస్పీ

***చిట్యాల, ఆగస్టు 26 ప్రభాతవార్త***



గడప గడపకు బిఎస్పీ కార్యక్రమంలో భాగంగా చిట్యాల మున్సిపాలిటీలో పార్టీ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని పర్యటించారు. పలు వార్డులలో గడప గడపకు తిరుగుతూ ప్రజలను కలుస్తూ పార్టీ గుర్తు అయిన ఏనుగు గుర్తును పరిచయం చేస్తూ కాలనీలలోని సమస్యలను అడిగి తెలుసు కున్నారు. వచ్చే ఎన్నికల్లో బిఎస్పీ ఏనుగు గుర్తుకు ఓటు వేసి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు గద్దపాటి రమేష్, మర్రి శోభ, పార్టీ మండల అధ్యక్షుడు గ్యార శేఖర్, మునుగోటి సత్తయ్య, అవిరెండి ప్రశాంత్, విట్టా నరసింహరాజ్, అన్నమల్ల సైదులు, భీమపాక అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

***చిట్యాల, ఆగస్టు 26 ప్రభాతవార్త***

మున్సిపాలిటీలోని 8వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ నాయకుడు కుక్కల మోహన్ సోదరుడు కిరణ్ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందాడు. శనివారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కిరణ్ మృతదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. 10వ వార్డులోని బెల్లి లి ంగయ్య అనారోగ్యంతో మృతి చెందగా మృతదేహంపై ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకటరెడ్డి, వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ మెండే సైదులు, జగిని భిక్షంరెడ్డి, బొబ్బల శివశంకర్‌రెడ్డి, కోనేటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.






# ఆడపిల్లలను మంచి నడవడికతో పెంచాలి

***నకిరేకల్,ఆగస్టు 26 ప్రభాతవార్త :***



ఆడ పిల్లలను చిన్నప్పటి నుంచే మంచి నడవడికతో పెంచాలని చందుపట్ల ఎంపిటిసి ఇమడపాక లక్ష్మి వెంకన్న అన్నారు. నకిరేకల్ మండలంలోని చందుపట్ల గ్రామంలో ఐసిడిఎస్ స్వరక్ష డే ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రంలో ఆమె మాట్లాడారు. సమాజంలో ప్రతి ఒక్కరు ఆడపిల్లల అమ్మకాల విషయంలో, మత్తు పదార్థాలకు బానిస కాకుండా సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపివో అగ అస్రా అంజుమ్, సూపర్‌వైజర్, సునిత, జ్యోతి, సరిత, భవాని, అంగన్‌వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రంగాలలో అభివృద్ధి సాధించిన తెలంగాణ : ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

***నకిరేకల్,ఆగస్టు 26 ప్రభాతవార్త :***



తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో గొప్పగా అభివృద్ధి సాధించిందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. హరితహారం కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా నకిరేకల్‌లోని మూసీరోడ్డులో స్వతంత్ర్య భారత వజ్రోత్సవాల ముగింపు సందర్భంగా మొక్కలు నాటే కార్య క్రమాన్ని శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ ఏర్పడిన తరువాత హరితహారం అనే మహోన్నత కార్యక్రమానికి ముఖ్య మంత్రి కేసిఆర్ శ్రీకారం చుట్టి హరిత తెలంగాణగా రూపుదిద్దారన్నారు. దేశానికే అన్నం పెట్టే అన్నపూర్ణగా తెలంగాణ రాష్ట్రం ఎదదగడం గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లకు కనీస వేతనం అమలు చేయాలి

***చిట్యాల, ఆగస్టు 26 ప్రభాతవార్త***



ఆశా వర్కర్లను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెట్టిచాకిరీ చేయించు కుంటున్నాయని, వారికి కనీస వేతనం రూ. 18 వేలు ఇవ్వాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు నారబోయిన శ్రీనివాస్ డిమాండ్ చేశారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని నాయబ్ తహసీల్దార్ రాగ్యానాయక్‌కు అందజేశారు. సమస్యల పరిష్కారం చేయకపోతే ఈ నెల 29న రాష్ట్ర వ్యాప్తంగా మహాధర్నా చేపడతామని హెచ్చరించారు. సెప్టెంబర్ 5న ఆశా డే సందర్భంగా ప్రభుత్వ వైద ్యశాలల ముందు ధర్నా చేపడతామని, 11న హైద్రాబాద్ కమీషనర్ కార్యాలయం ముందు ధర్నా చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహంకాళి పద్మ, గోలి జయసుధ, పత్తి అరుణ, మేడి లావణ్య, మల్లం పూజ, శంభయ్య తదితరులు పాల్గొన్నారు.

# చిన్ననాటి నుండే శాస్త్రీయ అవగాహన పెంపొందించుకోవాలి

**మునగాల, ఆగస్టు 26 ప్రభాతవార్త :** విద్యార్థులు చిన్ననాటి ను ండే శాస్త్రీయ అవగాహనను పెంపొందించుకోవాలని జిల్లా సైన్స్ అధికారి దేవరాజ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని నూ ్య ప్రజ్ఞ హైస్కూల్‌లో చంద్రయాన్ -3 విజయోత్స వ వేడుకల్లో భాగంగా ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. మాయలు, మంత్రాలు ఉండవని, గారడి వారు చేసే మ్యాజిక్కులను బాబాలు చేసే ట్రిక్కులను కూడా సైన్స్ ప్రయోగంలోని భాగాలేనన్నారు. వాటిని కూడా ప్రయోగాలుగానే భావించాలని, మహిమలు కావని ఆయన పేర్కొన్నారు. చంద్రయాన్ -3 భారతీయ శాస్త్రజ్ఞు ్ఞల ప్రతిభా పాటవాలేనని ఈ సందర్భంగా మన భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా నిలిచిన వారికి మనం కృతజ్ఞతలు తెలియజేయాలన్నారు. అ ంతకు ముందు మదర్ థెరిస్సా జయంతి సందర ్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కృష్ణమూర్తి,




పాఠశాల చైర్మన్ పుష్పలత, ప్రధానోపాధ్యాయులు సతీష్, ఉపాధ్యాయులు సైదులు, ఆంజనేయులు, జనార్ధన్, బద్రి, అశి ్వని తదితరులు

# విద్యయే ప్రగతికి సోపానం

**గుర్రంపోడ్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి విద్యతోనే సమసమాజ నిర్మాణం సాధ్యం అవుతుందని బుసిరెడ్డి ఫౌండేషన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు. బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని గుర్రంపోడ్ మండలం, ఉట్లపల్లి, గుర్రంపోడ్, చామలేదు, కొప్పోలు, నడికూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుమారు 470 మంది విద్యార్థులకు ఆయన స్కూల్ బ్యాగులు పంపిణీచేసి మాట్లాడారు. విద్యతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమని అన్నారు. మనకు ఉన్న దాంట్లో కొంత ఇతరులకు సహాయం చేయడంలోనే నిజమైన సంతృప్తి లభిస్తుందని అన్నారు. నిరుపేదలకు సహాయం చేయడంలో బుసిరెడ్డి ఫౌండేషన్ ముందువరుసలో ఉంటుందని అన్నారు. ఈకార్యక్రమంలో గుర్రంపోడ్ జెడ్పిటిసి గాలి సరిత రవికుమార్ గౌడ్, తిరుమలగిరి సాగర్ మండల వైస్ఎంపిపి యడవల్లి దిలీప్‌రెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులు, సర్పంచులు మదర్షా, తిరుగుడు జ్యోతి లింగారెడ్డి, నెల్లికల్లు సర్పంచ్ జనార్ధన్‌రెడ్డి, సుంకిశాల



సర్పంచ్ కేళావత్ జ్యోతి రామకృష్ణ నాయక్, నడికూడ యంపిటిసి కళ్యాణ్, ఉప సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, మట్టపల్లి ప్రదీప్‌రెడ్డి, తిరుమలనాథ్ గుడి చైర్మన్ బుర్రి రామిరెడ్డి, గ్రామశాఖ చైర్మన్ శ్రీనివాస్‌చారి, మాజీ సర్పంచ్ జానయన్య, శ్రీనివాస్ లక్ష్మారెడ్డి, వెంకట్‌రెడ్డి, కోటిరెడ్డి, మేకల ఎద్దయ్య, సైదులు, వినయస్ ప్రసాద్, నాగిళ్ళ సత్తయ్య, కోటయ్య, అనుముల కోటేష్, రమేష్‌చారి, భాస్కర్‌రెడ్డి, లింగస్వామి, వెంకటేశ్వర్లు, శివానంద పాల్గొన్నారు.

# భువనగిరిలో బీజేపీ బలంగా ఉంది

**- నరేంద్ర మోడీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాండి .. విజయం మనదే**
**- కర్ణాటక ఎమ్మెల్యే అవినాష్ జాదవ్**



**భువనగిరి, ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే ప్రవాస్ యోజనలో భాగంగా పట్టణ అధ్యక్షులు పాదరాజు ఉమాశంకర్‌రావు అధ్యక్షతన స్థానిక గౌరీ మనోహర్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చొంచోడి ఎమ్మెల్యే అవినాష్ జాదవ్ పాల్గొని మాట్లాడుతూ .. దేశంలో, భువనగిరిలో బిజేపీ పార్టీ బలంగా ఉందని, రాబోయే ఎన్నికలలో భువనగిరిలో బిజేపీ జెండా ఎగురవేస్తానని, అందుకు కావాల్సి న కార్యకర్తల బలం పుష్కలంగా ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేసే అభివృద్ధి ప్రజల్లోకి తీసుకెళ్ళి ప్రజలను చైతన్యవంతం చేయాలని స్థానిక ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండకట్టాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం బిజేపీ యువ మోర్చా జోనల్ ఇంచార్జ్ పట్నం కపిల్ ఆధ్వర్యంలో భువనగిరి పురవీధుల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. తరువాత బస్సు మే భోజన్ కార్యక్రమంలో భాగంగా బోనగిరి పట్టణంలోని కుమ్మరివాడలో ఓబీసీ మోర్చా పట్టణ కార్యదర్శి కొలిచెర్ల మల్లికార్జున్ ఆధ్వర్యంలో బస్తీ వాసులతో కలిసి భోజనం చేశారు. తరువాత కేంద్ర



ప్రభుత్వం నుండి ఖాదీ బోర్డు సౌజన్యంతో వచ్చినటువంటి సారే మెషిన్లలను వాళ్ళు చూసి కుండలు తయారయ్యే విధానాన్ని ఎమ్మెల్యేకు వివరించారు. అదేవిధంగా కుమ్మరి సంఘం ప్రతినిధులు వారికి కుండా బాటిళ్ళు, గ్లాసులు బహుమతిగా అందించారు. తరువాత భువనగిరి పట్టణానికి చెందిన భారతీసభ్యులు ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరారు. అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పీ.వీ.శ్యాంసుందర్‌రావు అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. పలు కార్యక్రమాలలో జిల్లా ఇంచార్జ్ నందకుమార్‌యాదవ్ అసెంబ్లీ ఇంచార్జ్‌చిక్క కృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతంశెట్టి రవీందర్, పాశం భాస్కర్, గూడూరు నారాయణరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నార్ల నర్సి ంగ్‌రావు, రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి జగన్మోహన్‌రెడ్డి, ఫ్లో లీడర్ మాయ దశరథ సీఎన్‌రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శులు,ఉడుత భాస్కర్ ఎంగిలి లక్ష్మన్, మాజీ మున్సి పల్ చైర్మన్ సుర్వి లావణ్య, కౌన్సి లర్ రత్నపురం బాలరాం, కవిత, నరసింహాచారి, బొర్రా రాకేష్, రాజశేఖర్‌రెడ్డి, కొండం ఉపేందర్, పుల్ల శివ, కపిల్, శ్రీశైలం, సంతోష్, విజయ్, రామకృష్ణారెడ్డి, శ్రీనివాస్, చారి, కోటి, నగేష్,మల్లిక, జహంగీర్, స్వామి, మల్లేష్, శ్రీను, కృష్ణ, కుమార్, కిరణ్, రాకేష్, హరి, ఎల్లమ్మ,మల్లమ్మ, కిష్టమ్మ రాధిక, స్వామి, మాధురి, సుధర్శన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ భవన నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన జాయింట్ డైరెక్టర్



**భువనగిరి, ప్రభాతవార్త :** స్థానిక పాత మార్కెట్ కమిటీ భవన స్థలంలో రూ.4.25 కోట్ల నిధులతో నిర్మించితలపెట్టిన నూతన కార్యాలయ భవనం, కమర్షియల్ కాంప్లెక్స్ స్థలాన్ని వరంగల్ మార్కెటింగ్ జాయింట్ యాక్టర్ మల్లేశం, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డితో కలిసి ఇతర అధికారులు పరిశీలించారు. కార్యాలయ భవనాన్ని కమర్షియల్ కాంప్లెక్స్ ను నిర్మాణం చేయడానికి స్థలం అనుకూలంగా ఉన్నదని ఈ విషయంపై



ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని డైరెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ రాజేందర్‌రెడ్డి, డైరెక్టర్ శాలువాలతో సన్మానించారు. అనంతరం మార్కెట్ డైరెక్టర్ గంజ్ మార్కెట్‌లో తనిఖీలు నిర్వహించారు. ఆయన వెంట మార్కెట్ సెక్రటరి ఉన్నారు.

# పెంచికల్‌దిన్న
# చిన్న చెరువు ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి



**నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 26 ప్రభాతవార్త:** నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్న ఊర చెరువు ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని నేరేడుచర్ల మండల టిడిపి అధ్యక్షుడు ఇంజమూరు వెంకటయ్య డిమాండ్ చేశారు. చెరువు ఆక్రమణకు గురవుతుందని స్థానిక మండల తహసిల్దార్‌కు, ఇరిగేషన్ శాఖ అధికారికి, జిల్లా కలెక్టర్ సూర్యపేటకు దరఖాస్తులు పెట్టుకున్నా ఇంతవరకు చర్యలు తీసుకోకపోగా చెరువు ఆక్రమణలు, కబ్జాలు చేయడం ఎక్కువ అయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. కబ్జాదారులు సొసైటి సభ్యుల పట్ల అహంభావంతో మాట్లాడుతున్నారని, ప్రభుత్వ ఆస్తులను, చెరువులను పరిరక్షించాలని కోరారు. చెరువు ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని చెరువు విస్తీర్ణాన్ని సర్వే చేసి హద్దురాళ్ల వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిరికొండ మట్టయ్య, యడవెల్లి వెంకటకృష్ణ, గజగంటి శ్రీను, యామగాని రాంబాబుగౌడ్ పాల్గొన్నారు.

# అన్నపట్లలో అభివృద్ధి పనులు పరిశీలించిన ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి





**బీబీనగర్, ఆగస్టు 26 ప్రభాతవార్త:** బీబీనగర్ మండలం అన్నంపట్ల గ్రామంలో నూతంగా నిర్మించిన సిసి రోడ్డు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజి కాలువ నిర్మాణ పనులను శనివారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సందర్శించి పరిశీలించారు. అనంతరం గ్రామంలో ఓపెన్ జిమ్, గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. భారత స్వాతంత్ర వజ్రోత్స వాల్లో భాగంగా తెలంగాణకు కోటి మొక్కల హారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమాల్లో సర ంచు బొక్క వసుమతి జైపాల్‌రెడ్డి, ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి, మండల రైతు కో-ఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి, ఎంపిడిఓ శ్రీవాణి, మార్కెట్ డైరెక్టర్ చీర ఐలయ్య, సుధాకర్‌రెడ్డి, మండల అధ్యక్ష, కార్యదర్శులు రాచమల్ల శ్రీనివాస్, చింతల సుదర్శన్‌రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు మంచాల రవికుమార్, కొలను దేవేందర్‌రెడ్డి, జక్కి నగేష్, పర్వతం కృష్ణ, సోం రమేష్, సతీష్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులున్నారు.

## ఉచిత వ్యాధి నివారణ టీకాలు పంపిణీ

**గుండాల ప్రభాతవార్త:** మండల కేంద్రంలో పశు వైద్య, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సుమారు 125 పశువులకు ఉచితంగా గాలికుంటు, ముద్దచర్మ వ్యాధి టాకాలతో పాటు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిందం వరలక్ష్మి ప్రకాష్, ఎంపీటీసీ కుంచాల సుశీల అంజిరెడ్డి, మండల పశు వైద్యాధికారి డాక్టర్ ప్రత్యూష, విఎ ప్రవీణ్, గోపాలమిత్రలు గోవింద్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# పండుగలా కోటి వృక్షార్చన

## ప్రపంచానికే ఆదర్శం హరితహారం.. మంత్రి జగదీశ్వర్‌రెడ్డి

ప్రభాతవార్త, సూర్యాపేట

భారత స్వాతంత్ర వజ్రోత్సవాల ముగింపు సందర్భంగా శనివారం సూర్యాపేట నూతన సమీకృత కలెక్టరేట్ సమీపంలో కోటి వృక్షార్చన కార్యక్రమాన్ని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టణంలో 5 వేల వరకు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి జగదీశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ కోటి వృక్షార్చన కార్యక్రమం పండుగలా నిర్వహించినట్లు పేర్కొన్నారు. జిల్లాలో 4.50 లక్షలు మొక్కలు నాటే లక్ష్యం కాగా ఉద్యమంలా చేపట్టి లక్ష్యాన్ని పూర్తి చేసినట్లు తెలిపారు. నాటిన మొక్కల సంరక్షణ చర్యలను చేపట్టాలన్నారు. హరితహార కార్యక్రమం ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. రాష్ట్రంలో గ్రీనరీ శాతం 7.7 శాతం పెరిగిందన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలన్నారు. మున్సిపాలిటీ ఆవరణలో చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపి బడుగుల లింగయ్యయాదవ్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, డిఎఫ్ఓ సతీష్‌కుమార్, డిఎస్పీ నాగభూషణం, మున్సిపల్ కమీషనర్ రామాంజులరెడ్డి, సత్యనారాయణరెడ్డి, మున్సిపల్ కోఆప్షన్ స్వరూప తదితరులు పాల్గొన్నారు.



## వజ్రోత్సవాలలో భాగంగా ఒక్కరోజే కోటి మొక్కలు నాటిన మున్సిపల్ చైర్మన్



యాదగిరిగుట్ట ప్రభాతవార్త: యాదగిరిగుట్ట పురపాలక సంఘం పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వజ్రోత్సవ మేగా ప్లాంటేషన్ హరితహారం కార్యక్రమంలో యాదాద్రి మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధాహేమెందర్ గౌడ్, కమిషనర్ బాలకృష్ణ పాల్గొని మొక్కలను నాటారు. యాదాద్రి పట్టణంలో శనివారం ఒక్కరోజు ఒక్క కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా హ్యాపీ సిటీ వెంచర్ నందు 9000 మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మేడబోయిన కటాం రాజ్ యాదవ్, కౌన్సిల్ సభ్యులు గౌలికార్ అరుణ రాజేష్, కోఆప్షన్ సభ్యులు పెరబోయిన పెంటయ్య, మున్సిపల్ మేనేజర్ నరేష్ రెడ్డి, ఆఫీస్ సిబ్బంది, ఆర్‌పీలు పాల్గొనడం జరిగింది.

## నకిరేకల్ టిక్కెట్‌పై అధిష్ఠానందే నిర్ణయం

నార్కట్‌పల్లి, ఆగస్టు 26 ప్రభాతవార్త

నకిరేకల్ కాంగ్రెస్ అభ్యర్థి విషయంపై అధిష్ఠానందే నిర్ణయం అని పుకార్లు నమ్మొద్దని ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వ్యాఖ్యానించారు.కార్యకర్తల అభిప్రాయం మేరకే అభ్యర్థి పేరును ప్రకటిస్తామని ఆయన కీలకమైన వ్యాఖ్యలు చేశారు.శనివారం మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల గ్రామంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ ముఖ్యకార్యకర్త సమావేశానికి ఆయన హాజరయి అందరితో చర్చించిన అనంతరం పాత్రికేయులతో మాట్లాడారు.తనకు రజాకీయ జన్మనిచ్చిన నకిరేకల్ నియోజకవర్గం తన ప్రాణం లాంటిదని, ఇక్కడ ప్రజలకు మేలు చేకూరడంతో పాటు మంచి పాలన అందించే దిశగా కార్యకర్తలతో చర్చించి నిర్ణయించిన అభ్యర్థికే టిక్కెట్ వచ్చేలా చూస్తానని ఆయన అన్నారు.వాడుకుని వదిలేసే అభ్యర్థులు కాదు, కార్యకర్తలంతా కలిసికట్టుగా ముందుకెళ్ళి నియోజకవర్గాన్ని కాపాడుకోవాల్సిన సమయం ఆసన్నమైందని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఎవరో పార్టీ మారుతున్నారని వారికే టిక్కెట్ ఇస్తారని సోషల్ మీడియాలో వస్తున్న పుకార్లను నమ్మొద్దని కీలక వ్యాఖ్యలు చేశారు.మన ఓట్లతో గెలిచి మనమీదే స్వారీ చేసే వాళ్ళను నమ్మొద్దని ఇక్కడ కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని,



గతంలో వారికంటే మన వాళ్ళే ముందంజలో ఉన్నారని ఆయన అన్నారు.రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన అన్నారు.నకిరేకల్, నల్లగొండ నాకు రెండు కళ్ళలాంటివని , మనం పిలిస్తే వచ్చే ఎమ్మెల్యే కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బతుత్ల ఉషయ్య, నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం



### జడ్పీ సీఈవో ప్రేమ్‌కరణ్‌రెడ్డి

చిట్యాల రూరల్, ఆగస్టు 26, ప్రభాతవార్త

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జెడ్పీ సీఈవో ప్రేమ్‌కరణ్ రెడ్డి అన్నారు. భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల ముగింపు ఉత్సవాలను పురస్కరించుకొని శనివారం ఒకరోజు రాష్ట్రవ్యాప్తంగా కోటి మొక్కలు నాటాలని రాష్ట్ర ప్రభుత్వ పిలుపుమేరకు చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామ శివారులోని ఓ ప్రైవేట్ వెంచర్ లోని 10శాతం ప్రభుత్వ భూమిలో చేపట్టారు. ఈకార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఎంపిపి కొలను సునీతవెంకటేష్‌గౌడ్, జడ్పిటిసి సుంకరి ధనమ్మ యాదగిరిగౌడ్‌లతో కలిసి హరితహారం మొక్కలను నాటారు. ఈసందర్భంగా జడ్పీ సీఈఓ మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురియాలన్నా.. పర్యావరణంలో సమతుల్యత ఉండాలన్నా ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని సూచించారు. మొక్కలతోనే మానవ మనుగడ ముడిపడి ఉందని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. అనంతరం జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు రెగ్యులరైజేషన్ నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రత్నం పుష్ప నర్సింహా, ఎంపీటీసీ దుబ్బ పద్మకుమారస్వామి, ఎంపీడీవో బి. లాజర్, ఎంపీవో పద్మ, ఏపీవో శ్రీలత, పంచాయతీ కార్యదర్శులు ఎం. కృష్ణయ్య, గోలి మల్లేష్, వార్డు సభ్యులు గోపగోని నర్సింహా, బొడిగె బాలరాజు, కో ఆప్షన్ సభ్యుడు బుస్సు భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించాలి

మునుగోడు ఆగస్ట్ 26 ప్రబాతవార్త

కాంగ్రెస్ పార్టీ తరపున మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించాలని టిపిసిసి ప్రధాన కార్యదర్శి పున్న కైలాష్‌నేత కాంగ్రెస్ పార్టీ నాయకత్వాన్ని కోరారు. శనివారం మండలకేంద్రంలో ఒక ప్రకటన ద్వారా మాట్లాడుతూ రాష్ట్రంలో రానున్న ఎన్నికలలో బడుగు, బలహీనవర్గాల ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీలకు కాంగ్రెస్ పార్టీ పెద్ద పీట వేస్తుందని నమ్మకం ఉందన్నారు. తెలంగాణ ఇచ్చిన కృతజ్ఞతగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వసు_ందని దీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధినాయకురాలు సోనియా సారధ్యంలో ఇద్దరు బిసిలకు సీట్లు కేటాయించాలనే ఉద్ధేశ్యంతో బిసి డిక్లరేషన్ జరిగిందన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యమ నాయకుడిగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కీలక పాత్ర పోషించానన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో వందల కేసులు ఎదుర్కొని జైలు జీవితం గడిపానని తెలిపారు. బడుగు, బలహీన వర్గాల పద్మశాలి బిడ్డగా కా ంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వం మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థిగా తన పేరును ఖరారు చేయాలని కోరారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత : ఎమ్మెల్యే భాస్కర్‌రావు




మిర్యాలగూడ రూరల్,అగస్టు 26 ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు.శనివారం మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామపంచాయతీలో రూ.30లక్షల నిధులతో నూతన సిసి రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భాస్కర్‌రావు అగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. అంతకు ముందు బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా భాస్కర్‌రావు పేరు ఖరారు కావడంతో గ్రామ ప్రజలు, నాయకులు, ప్రజాప్రతినిధులు గజమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరంలో వెంకటాద్రిపాలెంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి, పిఎసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, నాయకులు చిట్టిబాబునాయక్, గడగోజు ఏడుకొండలు, ఎఎంసి డైరెక్టర్ చలికంటి యాదగిరి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మట్టపల్లి సైదులుయాదవ్, సర్పంచులు బారెడ్డి అశోక్‌రెడ్డి, చౌగాని బిక్షంగౌడ్, ఎంపిటిసి అకుమర్తి గణేష్, బిఆర్ఎస్ నాయకులు అకుమర్తి వెంకన్న, చింతల వెంకటేశ్వర్లు, కామిశెట్టి శ్రీనివాస్, కొత్త వెంకటేష్, బచ్చలకూరి శ్రీనివాస్, మాచర్ల పెద్ద అంజయ్య, దాసరి నాగరాజు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే:** మిర్యాలగూడ మండలంలోని దుబ్బతండాలో పంచాయతీరాజ్‌శాఖ ద్వారా రూ.20లక్షల నిధులతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు ప్రారంభించారు. అనంతరం ఇటీవల మృతి చెందిన హరిబాబు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి, ఎఇ అదినారాయణ, సర్పంచ్ మాలోతు అంజమ్మ, ఎంపిటిసి సుజాత, పంచాయతీ కార్యదర్శి, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

### టిపిసిసి ప్రధానకార్యదర్శి చలమల కృష్ణారెడ్డి



చండూరు, 26, ఆగష్టు, ప్రభాతవార్త: కాంగ్రెస్‌తోనే అన్నివిధాల అభివృద్ధి సాధ్యమని, అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,మనుగోడు నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్చార్జ్ చలమల కృష్ణారెడ్డి అన్నారు.ప్రజా చైతన్య యాత్రలో భాగంగా శనివారం మండలంలోని పలు గ్రామాలలో పర్యటించారు.ఈ సందర్భంగా గ్రామాలలో కార్యకర్తలు ,అభిమానులు పెద్ద సంఖ్యలో స్వాగతం పలికారు.వీధుల్లో పర్యటించి ప్రజలతో మాట్లాడారు.వారి సమస్యలు తెలుసుకున్నారు. గ్రామాలలో సరైన రోడ్డుమార్గాలు లేవని,అధికార పార్టీ ఎమ్మెల్యే గ్రామీణ ప్రాంతాలకు చేసిందేమిలేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఇందిరమ్మ ఇండ్ల కింద 5లక్షల రూపాయలు,5వందలకే గ్యాస్‌సిలిండర్, రైతు బంధు ఎకరానికి 15వేలు, నిరుద్యోగభృతితోపాటు ఏక కాలంలో రైతులకు రుణమాఫి, రేషన్ దుకాణాలలో 9రకాల సరుకులు అందజేస్తామన్నారు. విద్యవైద్య సేవలను మరింత విస్తృతం చేస్తామన్నారు. బిఆర్ఎస్ హయాంలో పల్లెలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని,బెల్టు షాపులుమాత్రం వెలిశాయంటూ మండిపడ్డారు. పడమటితాళ్ల గ్రామంలో పెద్ద ఎత్తున యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు కోడి గిరిబాబు,వంగూరి యాదయ్య, జావిద్, ఖలీల్, పాలకూరి నాగరాజు, విష్ణు, నరసింహా, రాజు,శ్రీనివాస్‌రెడ్డి, ఆయాగ్రామాల కాంగ్రెస్‌పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సూక్ష్మపోషకాల లోపాన్ని తగ్గించేందుకే పోర్టిఫైడ్ రైస్

మిర్యాలగూడ క్రైం, అగస్టుట 26 ప్రభాతవార్త

సూక్ష్మపోషకాల లోపాన్ని తగ్గించేందుకే కేంద్ర ప్రభుత్వం ఫోర్టిఫైడ్ రైస్ సరఫరా చేస్తున్నట్లు ఎఫ్‌సిఐ మిర్యాలగూడ మేనేజర్(డిపో కో-అర్డినేషన్) బి.కె.సుకేష్ అన్నారు. ఎఫ్‌సిఐ ప్రధాన కార్యాలయం సూచన మేరకు శనివారం మిర్యాలగూడలోని ఎఫ్‌సిఐలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఎఫ్‌సిఐ కార్యకలాపాలను ప్రజలకు చేరువ వేయడంలో భాగంగా బియ్యం సేకరణ, నిల్వ రవాణా తదితర అంశాలలో ఈఎప్‌సిఐ అవలంభిస్తున్న ఉత్తమ పద్దతులను వివరించారు. ప్రధానంగా దేశంలో సూక్ష్మపోషకాల లోపాన్ని తొలగించడానికి భారత ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పోర్టిఫైడ్ బియ్యం పంపిణీ చేపట్టిందని తెలిపారు. ఎఫ్‌సిఐ నిర్వహణలో పారదర్శకత ఖచ్చితత్వాన్ని ప్రోత్సాహిస్తూ డిపో అన్‌లైన్ సిస్టమ్(డిఓఎస్) అమలు చేస్తున్నట్లు సుకేష్ చెప్పారు. మిర్యాలగూడ డివిజనల్ కార్యాలయ పరిధిలో జనవరి 23 నుండి నేటి వరకు 155236 మెట్రిక్ టన్నులు




బలవర్థకమైన బియ్యాన్ని సేకరించామని, అదే విధంగా దేశంలోని వివిధ ప్రాంతాల్లో ప్రజల అవసరాలను తీర్చడానికి 90205 మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలు సరఫరా చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్లు రమేష్, శేఖర్‌బాబు, శివకుమార్, సందీప్, క్వాలిటీ కంట్రోల్ సిబ్బంది పాల్గొన్నారు.

## 6వ వార్డులో మొక్కలు నాటిన ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ క్రైం, అగస్టు 26 ప్రభాతవార్త

ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శనివారం పట్టణంలోని 6వ వార్డులో స్వతంత్ర భారత వజ్రోత్సవాలు ముగింపు సందర్భంగా చేపట్టిన కోటి వృక్షార్చన భాగంగా మొక్కలను మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, కౌన్సిలర్ సాధినేని స్రవంతిశ్రీనివాస్‌రావుతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, ఫారెస్ట్ రేంజ్ అఫీజర్ అనందర్‌రెడ్డి, సెక్షన్ అఫీసర్లు సంతోష్, రాములు, బీట్ అఫీసర్ ప్రవీణ్‌రెడ్డి, మెప్మా బక్కయ్య, వెంకటేశ్వర్లు, మహిళా సంఘాల సభ్యులు, బిఆర్‌ఎస్ నాయకులు కావలి వెంకన్న, ఉపేందర్‌తో పాటు మైనార్టీసెల్ రాష్ట్ర నాయకులు అహ్మద్‌ఖాన్, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# దొంగ అరెస్ట్: బంగారు గొలుసు రికవరీ: సిఐ రాఘవేందర్

మిర్యాలగూడ క్రైం, అగస్టు 26 ప్రభాతవార్త

మహిళ మెడ మీద నుండి బంగారు గొలుసు లాక్కెల్లిన దొంగను శనివారం మిర్యాలగూడ ఒన్‌టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. సిఐ రాఘవేందర్ తెలిపిన వివరాల ప్రకారం..ఈదులగూడెంలో వాహన తనిఖీల్లో గుంటూరు పట్టణానికి చెందిన పసుపులేటి సాయినాథ్‌బాబు స్కూటిపై అనుమానాస్పందంగా పట్టుబడగా విచారణలో గొలుసు దొంగగా తేలిందన్నారు. పట్టణంలోని ముత్తిరెడ్డికుంటకు చెందిన నర్సమ్మ అనే మహిళ మేడలోంచి 3 తులాల బంగారు గొలుసు లాక్కెటినట్లు తేలిందన్నారు. అతనిపై గుంటూరులో రౌడీషిట్ ఉందన్నారు. బంగారు గొలుసు రికవరీ చేసి కోర్టుకు రిమాండ్ తరలించినట్లు సిఐ తెలిపారు. ఈ




కార్యక్రమంలో కానిస్టేబుళ్లు వెంకటేశ్వర్లు, హుస్సేన్, సైదులున్నారు.

## అన్ని వర్గాల సంక్షేమం కోసం కెసిఆర్ కృషి

మిర్యాలగూడ క్రైం, అగస్టు 26 ప్రభాతవార్త

సంక్షేమ అభివృద్ధిలో తెలంగాణ నెంబర్‌వన్‌గా నిలిచిందని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావులు అన్నారు. శనివారం స్థానిక ఎస్‌విగార్డెన్స్‌లో బిసి బంధు 300మందికి మూడు కోట్ల రూపాయల విలువచేసే చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం కోసం కెసిఆర్ కృషి చేస్తున్నారన్నారు. నిరుద్యోగులు ఉపాధి అవకాశాలు పొందే విధంగా ప్రభుత్వం బిసిబంధు ద్వారా ప్రోత్సాహిస్తుందన్నారు. వందశాతం సబ్సిడితో ఈ అర్థిక సాయం అందజేస్తున్నారని, బిసి సామాజికవర్గ ప్రజలు అర్థికంగా బలోపేతం కావాలన్నారు. అన్ని వర్గాల ప్రజలు అర్థికంగా బలోపేతం అయ్యేందు కెసిఆర్ పట్టుదలతో పనిచేస్తున్నారన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ది చేస్తూనే దేశంలో ఎక్కడ లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చి సంక్షేమ రాష్ట్రంగా మారుస్తున్నారని చెప్పారు. ముఖ్యంగా రైతుల సంక్షేమం



కోసం అనేక పథకాలు తీసుకొచ్చారని, రైతు రాజ్యంగా కెసిఅర్ పాలన సాగిస్తున్నాడని తెలిపారు. తెలంగాణలో కెసిఅర్ హ్యాట్రిక్ సాధించబోతున్నారని, మిర్యాలగూడలో మరోసారం భాస్కర్‌రావుని గెలిపించి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, రైతుబంధుసమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు, ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి, ఎంపిపిలు, జడ్పిటిసిలు, సర్పంచులు, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు, బిఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలను నాటుదాం,పర్యావరణాన్ని కాపాడుకుందాం

త్రిపురారం,26ఆగష్టు,ప్రభాతవార్త:

తెలంగాణ హరితాహారం కార్యక్రమంలో భాగంగా అడవుల పెంపే లక్ష్యంగా చేపట్టిన కోటి వృక్షత్సవాల సందర్భంగా శనివారం మండలంలోని కంపసాగర్ సంపదవనంలో ఎంపిపి అనుముల పాండమ్మ,ఏఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, క్లస్టర్ ఏపి డి నాగయ్యతో కలిసి కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఏఎంసి చైర్మన్ చంద్రారెడ్డి మాట్లాడుతూ తెంగాణలో ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రత్యేకదృష్టితో చేపట్టిన హరితాహారంలో 7.7శాతం గ్రీనరీ పెరిగిందన్నారు.మొక్కల పెంపకాన్ని సామాజిక బాధ్యతగా చేపట్టి నాటిన మొక్కలను సంరక్షించుకుందామన్నారు.ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపిపి అవిరెండ్ల మట్టయ్య, ఎంపిడివో ఆర్.అలివేలు మంగమ్మ,ఎంపివో ధూపాటి భిక్షంరాజు, సర్పంచులు దాసరి అడవయ్య, రమేష్‌రెడ్డి, చిమట మట్టయ్య, కలగాని శవణ్,నాయకులు రామచంద్రయ్య, ఇన్చార్జ్‌ఎపివో కృష్ణ నాయక్, ఈసి కిరణ్ , బీట్ ఆఫీసర్ గిరి.టిఏలు బాలరాజ్, అలీ,నవ్య,పంచాయతీ కార్యదర్శి ఆవుల రజిత, తదితరులు పాల్గొన్నారు.



అదేవిదంగా ఎస్టీ మిని గురుకుల బాలికల పాఠశాలలో స్థానిక సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి మొక్కలు నాటారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయితీలలో గుర్తించబడిన ప్రదేశాలలో స్థానిక సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామి సిబ్బంది ఆధ్వర్యంలో మొక్కలు నాటారు.





## ఓటు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలి

జాజిరెడ్డిగూడెం 26 ప్రభాతవార్త

18 సంవత్సరాలు నిండిన యువత ఓటు హక్కు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు కోరారు. శనివారం జాజిరెడ్డిగూడెంలోని ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1-10-2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు కొరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో బిఎల్ఓలు అందుబాటులో ఉంటారని ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఓలు, (అంగనివాడీ టీచర్లు) అంజమ్మ, భాగ్యమ్మ, శ్రీదేవి, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి

జాజిరెడ్డిగూడెం 26 ప్రభాతవార్త



ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని జడ్పిటిసి దావుల వీరప్రసాద్ యాదవ్ అన్నారు. స్వతంత్ర ఉత్సవాలు ముగింపు సందర్భంగా శనివారం కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు జీవకోటికి ప్రాణధారమన్నారు. హరితహారంలో విరివిగా మొక్కలు నాటి సంరక్షించాలని పేర్కొన్నారు. వృక్షాలు మానవ మనుగడకు ఎంతగానో దోహదపడుతాయని అన్నారు. హరితహారంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సునిత రామలింగయ్య, ఉప సర్పంచ్ ప్రబాకర్, నాగయ్య, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భిక్షవమ్మ మృతి పార్టీకి తీరని లోటు

నూతనకల్ 26 ప్రభాతవార్త

మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు మహేశ్వరం భిక్షువమ్మ మృతి పార్టీకి తీరని లోటని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి అన్నారు. శనివారం ఆమె మృతదేహంపై పార్టీ జెండాను కప్పి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో స్థానిక సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్‌రెడ్డి, చంద్రకళ, వెంకటయ్య, కృష్ణారెడ్డి, అంజయ్య, మల్లారెడ్డి, రాజ బహదూర్‌రెడ్డి, మహేష్, సాగర్, వెంకన్న, దయాకర్‌రెడ్డి, అశోక్, గఫార్, కేశవచారి, మహేష్, రవి, అశోక్, మురళి తదితరులు ఉన్నారు.



## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

నూతనకల్ 26 ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంపిపి భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, స్థానిక సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని స్వాతంత్ర భారత వజ్రోత్సవాల ముగింపు ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన కోటీ వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి అనంతరం మాట్లాడుతూ హరితహారం వల్లే వాతావరణ సమతుల్యం ఏర్పడిందని దీంతో వర్షాలు సకాలంలో కురుస్తున్నాయని అన్నారు. మొక్కలు పెంచడం ద్వారా మంచి ఆక్సిజన్ లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మొక్కలు పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత: చైర్మన్

**ఆలేరు, ఆగస్టు 26, (ప్రభాతవార్త):**
మొక్కల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలో హరితహారంలో బాగంగా స్వతంత్ర భారత వజ్రోత్సవాలు ముగింపు వేడుకలను పురస్కరించుకొని స్థానిక గోల్డెన్ సిటీ వెంచర్లో 4500 మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనరల్ చక్రపాణి, వైస్ చైర్మన్ మొరిగాడి మాధవి, కౌన్సిలర్ బేతిరాములు, కోఆప్షన్ మెంబర్ ఎండీ రియాజ్, క్రే అశోక్, మున్సిపల్ సిబ్బంది ఉపేందర్, పోరెడ్డి ప్రసాద్, ఏలియా, విబికే



అన్నపూర్ణ, స్కూల్ విద్యార్థినిలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# నిధుల మంజూరితో గ్రామస్తుల ఆనందం

**మోతె, ఆగస్టు 26, (ప్రభాతవార్త):**
మండలంలోని విభాలపురం గ్రామం నుండి నాయకన్‌గూడెం, అన్నారిగూడెం నుండి కరక్కాయలగూడెం వెళ్లె రోడ్డు మరమ్మతుల నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోదాడ నియోజకవర్గంకు విడుదల చేసిన నిధుల్లో మోతె మండలంకు 5 కోట్ల రూపాయలు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ మంజూరు చేశారు. మండలంలో విభాళపురం నాయకన్‌గూడె రోడ్డుకు 3 కోట్లు, అన్నారిగూడె కరక్కాయలగూడెం గ్రామాల రోడ్ల నిర్మాణంకు 2 కోట్లు నిధులు మంజూరు కావడంతో విభళాపురం అన్నారిగూడెం, కరక్కాయలగూడెం గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఇట్టి నిదులతో రోడ్డు నిర్మాణం చేస్తే ప్రయాణానికి సులువుగా ఉంటుందన్నారు. రైతులు తమ వ్యవసాయ పొలాల వద్దకు వెళ్లటకు ట్రాక్టర్లు, వాహనాలు ప్రయాణించడానికి ప్రయాణికులకు ఉపయోగంగా ఉంటుందన్నారు. విభళాపురం గ్రామ రైతులు మైనంపాటి శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ ఏపూరి వీరాస్వామి, మైనంపాటి ప్రభాకర్‌రెడ్డి, నాయిని వెంకన్న, మొక్క వీరస్వామి, మొక్క రామ్మూర్తి, శేషగిరి, వీరస్వామి, గంట వీరబాబు, పడిశాల వెంకటేష్, మహేష్, శ్రీకాంత్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మీ లబ్దిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలి: ఎంఏ ఎగ్బల్

**ఆలేరు, ఆగస్టు 26, (ప్రభాతవార్త):**
గృహలక్ష్మీ పథకం లబ్దిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలని సీపీఎం పట్టణ కార్యదర్శి ఎంఏ ఎగ్బల్ కోరారు. శనివారం రోజున స్థానిక పట్టణ కేంద్రంలో రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహలక్ష్మీ లబ్దిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలని వార్డు సభల ద్వారా ప్రజల సమక్షంలో లబ్దిదారులు ఎన్నుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మోరిగాడి రమేస్, గనగాని మల్లేశం, తాళ్లపల్లి గణేష్, కాసుల నరేష్, చెన్న రాజేష్, బోనగిరి గణేష్, వద్దేమాన్ విప్లవ్ తదితరులు పాల్గొన్నారు.



## సూర్యాపేటలో బిసి జనగర్జన సభ

**ప్రభాతవార్త, సూర్యాపేట**
సూర్యాపేటలో సెప్టెంబర్ 10న రాష్ట్ర బిసి జనగర్జన బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు బిసి సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బొల్కా వెంకట్‌యాదవ్ అన్నారు. పట్టణంలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జరగబోయే శాసనసభ, పార్లమెంట్ ఎన్నికల్లో రాజకీయ పక్షాలు వారి మేనిఫెస్టోల్లో బిసి కులగణన చేపట్టాలని, బిసి ఉద్యోగ రిజర్వేషన్ కల్పించాలని, చట్టసభల్లో బిసిలకు రిజర్వేషన్లు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అన్ని పార్టీల్లో ఉన్న బిసిలంతా జనగర్జన బహిరంగ సభకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. బిసి



ప్రజాప్రతినిధులు, యువజన, విద్యార్థి సంఘాల నాయకులు, మేధావులు ఐక్యంగా సమస్యల సాధనకు ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం నాయకులు సతీష్, కిషోర్‌గౌడ్, సందీప్‌నాయుడు, కరుణాకర్, నవీన్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం పంపిణీ

**ఆలేరు, ఆగస్టు 26, (ప్రభాతవార్త):**
ఆలేరు మున్సిపల్ పరిధిలో క్రాంతి నగర్‌కు చెందిన ఇటీవల చింతకింది శంకర్ అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని పద్మశాలి చేయూత సభ్యులు తెలుసుకొని శనివారం వారి కుటుంబాన్ని పరామర్శించి బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలికి చేయూత సభ్యులు డాక్టర్ చింతకింది మురహరి, చిక్క శ్రవణ్‌కుమార్, వంగరి శివకుమార్, డాక్టర్ చింతకింది వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను సద్వినియోగం చేసుకోవాలి

**పెన్‌పహాడ్, ఆగస్టు 26 (ప్రభాతవార్త**
పశువులకు సీజనల్ వారీగా వ్యాపించే గాలికుంటు వ్యాధి నివారణకు పశు వైద్యశాఖ ఆధ్వర్యంలో అందించే టీకాలను పశువుల పెంపకందారులు సది వినియోగం చేసుకోవాలని సర్పంచ్ మామిడి వెంకన్న అన్నారు. శనివారం మండల పరిధిలోని లింగాల గ్రామంలో ఏర్పాటు చేసిన గాలికుంటు వ్యాధి నివారణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మ ండల పశు వైద్యాధికారి శ్రీజ మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో పశువులకు సోకే గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు అందించడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలో 600 పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలతో పాటు నట్టల నివారణ మందులు కూడా పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ



కార్యక్రమంలో జూనియర్ పశు వైద్యాధికారి స్వరూప్, జుబేర్, గోపాలమిత్రలు షేక్ మహ్మద్‌అలీ, మాతంగి సైదులు, సైదులు, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర వజ్రోత్సవాలు


**ఆత్మకూర్‌ఎస్, ఆగస్టు 26, (ప్రభాతవార్త**



: స్వాతంత్ర వజ్రోత్సవాలు కోటి మొక్కల కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని గ్రామపంచాయితీ నందు తెలంగాణ క్రీడ ప్రాంగణములో చెట్లు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీమతి స్వర్ణలత, ఎంపీడీఓ మల్సూర్‌నాయక్, సర్పంచ్ వీరారెడ్డి, ఏపీఓ ఈశ్వర్, టిఏ విజయ్, పీఎస్ సుధాకర్, వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## కండ్ల కలక్లపై విద్యార్థులకు అవగాహన

**పెన్‌పహాడ్, ఆగస్టు 26 (ప్రభాతవార్త**
మండలంలోని దూపహాడ్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు శనివారం కండ్ల కలకలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కండ్ల కలకలు రావడానికి గల కారణాలు, వాటి నివారణ గురించి సామాజిక కళాశాల విద్యార్థులు వివరించారు. కండ్ల కలకలు వచ్చినప్పుడు తీసుకోవాల్సి న జాగ్రత్తల గురించి కూడా వివరించారు. కండ్ల కలక వచ్చినప్పుడు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం ఎంతో ముఖ్యమన్నారు. విటమిన్ ఎ ఎక్కువగా లభించే పండ్లు, ఆకుకూరలు



ఎక్కువ తీసుకోవాలని, అవి కంటికి, కంటి చూపుకు చాలా అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సరళకుమారి, విద్యార్థులు, సామాజిక విజ్ఞాన కళాశాల విద్యార్థులు మనోగ్న, శ్వేత, పుష్ప, దీపికరెడ్డి, దివ్య, వైష్ణవి, భాగ్యశ్రీ, శార్వాణి, శివాని తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత

**పెన్‌పహాడ్, ఆగస్టు 26 (ప్రభాతవార్త**



మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఇంచార్జి ఎ ంపిడివో బాణాల శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని మహ్మదాపురం గ్రామంలో స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా కోటి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టగా పాల్గొని మాట్లాడారు. గ్రామంలో కమ్యూనిటీ హాల్ వద్ద విపిపి కమ్యూనిటీ ప్లాంటేషన్ ప్రోగ్రాం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండేటి రజనీ సుధాకర్, ఎంపిటిసి కొండేటి పవన్, ఎంపివో దొడ్డి నరేష్, ఏపీవో రవి, ఈసీ ఏకస్వామి, టిఏ అనూష, పంచాయితీ కార్యదర్శి జానయ్య, ఎఫ్ఏ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహా ధర్నాను జయప్రదం చేయాలని ప్రచారం

**మద్దిరాల 26 (ప్రభాతవార్త**
భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో ఈ నెల 29న హైదరాబాదులోని ఇందిరా పార్కులో మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు దీనిని జయప్రదం చేయాలని ఇవ్వడం, ఉమ్మడవెల్లి గ్రామాలలో ప్రచార క్యాంపియన్ నిర్వహించారు. ఇతర నిర్మాణ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి నాగెల్లి రామనర్సయ్య, జిల్లా కమిటీ సభ్యులు మరికంటి ఉపేందర్ పాల్గొని మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను మెరుగుపరచాలని ప్రమాద భీమాను ఆరు లక్షల నుండి 10 లక్షలు పెంచాలని సాధారణ మరణానికి లక్ష నుండి 5 లక్షలకు పెంచాలని,



మ్యారేజ్, మెటర్నిటీ గిఫ్ట్‌లకు లక్ష రూపాయలు పెంచాలని డిమాండ్ చేశారు. న్యూ లేబర్ కార్డు కోసం అధికారులు ప్రవేశపెట్టిన బయో మెట్రిక్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మంత్రి హరీష్‌రావు ఇచ్చిన హామీని నిర్ణయాలకు కట్టుబడి అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు అబ్బాస్, వెంకటయ్య, అంజయ్య, సోమయ్య, ఎల్లయ్య, వెంకన్న, శ్రీను, కృష్ణ, రాములు, ముత్తయ్య తదితరులు పాల్గొని పోస్టర్ ఆవిష్కరణ చేశారు.

# చేతులు కలిసేనా....

## -తమకే టిక్కెట్ దక్కుతుందని ధీమా
## -ఎవరికి వారే ప్రత్యేక కార్యక్రమాలు









*గుండాల, (ప్రభాతవార్త) :*

ఆలేరు కాంగ్రెస్ పార్టీ పరిస్థితి రసవత్తరంగా మారుతుంది. పార్టీకి బలమైనకేడర్ ఉన్నప్పటికి ఇక్కడి నేతలు చేతులు మాత్రం కలవడం లేదు. ఎవరికి ప్రత్యేక ఎ"జెండా"తో ముందుకు సాగడంపై పార్టీ కార్యకర్తల్లో అయోమయం నెలకొంది. ఒక వైపు కొత్తగా వలసలు .. ఏళ్ళుగా నియోజకవర్గాన్ని నమ్ముకుని పనిచేస్తున్న లీడర్‌లకు కంటిమీద కునుకు లేకుండా చేస్తుండగా మరో వైపు నేతల మధ్య నెలకొన్న అంతర్గత విభేదాలతో గందరగోళం నెలకొంది. సంక్షోభ సమయంలో పార్టీకి పెద్ద దిక్కుగా కార్యకర్తలకు అండగా నిలబడి .. ఎప్పటికప్పుడు కార్యక్రమాలు నిర్వహిస్తూ .. ఆర్థికంగా ఖర్చులు భరిస్తూ పార్టీని బలోపేతంచేస్తే ..తీరా ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తరువాత తమను కాదని, కొత్త నేతలకు టికెట్ కట్టబెడితే తమ రాజకీయ భవితవ్యం ఏమిటనే భావన ఆ పార్టీ నేతలను తీవ్రంగా వేధిస్తోంది.

**-తమదైన ముద్ర వేసేందుకు..**

ప్రస్తుత ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య వచ్చే ఎన్నికల్లో ఈ నియోజకవర్గం నుంచి తన అదృష్టాన్ని పరీక్షించుకోవాలని భావిస్తున్నారు. ఆయన గత మూడు సంవత్సరాలుగా నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తూ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు ముందుకు కదిలారు. ఇదిలా ఉంటే మాజీ ఎమ్మెల్యే కూడుదల నాగేష్ ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ జడ్పీఫ్లోర్ లీడర్ కూడుదుల్లా నగేష్ తనకు మరోమారు కాంగ్రెస్ పార్టీ పోటీ చేసే అభ్యర్థి ఖరారు చేస్తుందని బాహాటంగానే ప్రెస్‌మీట్ పెట్టి ప్రచారం చేసుకుంటున్నారు. అలాగే ప్రస్తుతం పీసీసీ అధికార ప్రతినిధి భూరెడ్డి అయోధ్యరెడ్డి తనకున్న రాజకీయ అనుభవాన్ని చాకచక్యంగా తన వైపు మలుచుకునేందుకు తనకున్న ఏ ఒక్క అవకాశం వదులుకోకుండా తెరచాటున కఠోర శ్రమ చేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. గత 30 ఏళ్ళుగా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూ కార్మిక సంఘ నాయకుడిగా పేరొందిన జనగామ ఉపేందర్‌రెడ్డి క్రమశిక్షణ కలిగిన ఒక కార్యకర్తగా సుదీర్ఘకాలం పాటు పార్టీ చేసిన సేవలను గుర్తించి అధిష్టానం తనకే టిక్కెట్ ఇస్తుందని ఆశ పడుతున్నారు. మోటకొండూర్ మండల పార్టీ అధ్యక్షులు ఎల్లంల సంజీవరెడ్డి సైతం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తనను అవకాశం కల్పించాలంటూ ధరఖాస్తులు చేసుకున్నారు. ఇటీవల చోటు చేసుకున్న రాజకీయ సమీకరణాల్లో కొంతమంది కాంగ్రెస్‌ను వీడి .. అధికార బీఆర్ఎస్ పార్టీలో చేరారు. గత దశాబ్ద కాలంగా యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కొనసాగిన కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఇటీవల కాంగ్రెస్ పార్టీకి గుడ్‌బై చెప్పి బీఆర్ఎస్ పార్టీలో చేరడంతో కరడుగట్టిన కాంగ్రెస్ పార్టీ నేతలు కొంతమంది ఆలోచనలో పడ్డారు. ప్రస్తుత ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం నుండి నియోజకవర్గానికి భారీగా నిధులుతెప్పించి అభివృద్ధి, సంక్షేమ పథకాల్లో ముందున్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్న ఆమెను ఎన్నికల్లో ఢీ కొట్టడం కాంగ్రెస్‌కు అంత సులువు కాదనే అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతుంది. భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆశీస్సులు తనకే పుష్కలంగా ఉన్నాయని, వచ్చే ఎన్నికల్లో తనకే కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ అధిష్టానం ఇస్తుందని, ఇందులో ఎటువంటి అనుమానాలు, డోకా లేదంటూ నిత్యం నియోజకవర్గంలో సుడిగాలి పర్యటనలు చేస్తూ బీర్ల ఐలయ్య కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేస్తున్నారు. బీర్ల ఫౌండేషన్ ద్వారా బీర్ల ఐలయ్య గత కొంతకాలంగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు వాటర్ ఫిల్టర్‌లు, వాటర్ క్యాన్‌లు విరాళాలుగా అందివ్వడంతో పాటు నిరంతరం ప్రజల మధ్యలో తిరుగుతున్నారు. నియోకజవర్గంలో కురుమ సామాజిక వర్గం అత్యధికంగా ఉన్నదని, అతకే ఈ సారి టికెట్ లభిస్తుందని, అందుకు భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి,పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, మాజీ ఎంపీ అంజన్‌కుమార్‌యాదవ్ ఆశీస్సులు తనకు పుష్కలంగా ఉన్నాయన్న ధీమాతో నియోజకవర్గంలో పర్యటనలు చేస్తున్నారు. నిత్యం ప్రజల మధ్యే ఉంటున్నానని, పార్టీ నుండి ఈ సారి టిక్కెట్ తనకే లభిస్తుందని ప్రస్తుత డీసీసీ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి ధీమాతో ముందుకు సాగుతున్నారు. ఈయనకు నియోజకవర్గ పరిధిలోని ఆత్మకూర్, గుండాల, ఆలేరు, బొమ్మలరామారం, యాదగిరిగుట్ట తదితర మండలాలపై కొంత పట్టుంది. కాగా గత ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయిన కల్లూరి రామచంద్రారెడ్డి సైతం తనకున్న రాజకీయ పలుకుబడిని ఉపయోగిస్తూ తనకే కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ ఇస్తుందని జోరుగా ప్రచారం చేసుకుంటున్నారు. కల్లూరి ఫౌండేషన్ పేరుతో పుస్తెమెట్టెలు, నూతన వస్త్రాల పంపిణీ, పేదలకు ఇల్లు నిర్మించే కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సైతం పోటీకి సై అంటున్నారు. ఉమ్మడి జిల్లాలోనే అత్యధికంగా ఆలేరు నియోజకవర్గంలోనే కాంగ్రెస్ పార్టీ నుండి ఆశావాహులు పోటీ పడి ధరఖాస్తులు చేసుకున్నారు. ఇదిలా ఉండగా వాస్తవంగా కాంగ్రెస్ పార్టీని నియోజకవర్గ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య, పీసీసీ అధికార ప్రతినిధిభూరెడ్డి అయోధ్యరెడ్డి, కల్లూరి రామచంద్రారెడ్డి, ఎల్లల సంజీవరెడ్డిలు గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. ఎమ్మెల్యే టిక్కెట్ ఆశించి బలమైన నాయకులే తన అనుచరులతో మరి ధరఖాస్తు రుసుములు వారే పెట్టి పోటీపడి ధరఖాస్తులు పెట్టడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటనే ఆలోచనలో పడ్డారు. పోటీపడి ధరఖాస్తులు వేయించిన నాయకులే ఒక వేదిక మీదకు వచ్చి పరిష్కార మార్గం అధిష్టానానికి చూపితే తప్ప ఇప్పట్లో ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎవరనేది తెలని వాతావరణం కనిపిస్తుంది.

# ధాన్యం అమ్మి నష్టపోయిన రైతులకు న్యాయ సేవా సంస్థ ద్వారా న్యాయం

*భువనగిరి, (ప్రభాతవార్త) :*

గత ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం అమ్మిన రైతులు, ధాన్యం అమ్మకాల్లో తరుగు మరియు గ్రేడింగ్‌లో నష్టపోయామని, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అగ్రీ లీగల్ ఎయిడ్ క్లినిక్‌లో దరఖాస్తు చేసుకోగా శనివారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బాధిత రైతులు నష్టపరిహారం పొందేలా ప్రీ లిటిగేషన్ ద్వారా రైతుల ఫిర్యాదులు పరిష్కరించబడ్డాయి. వివరాలలోకి వెళితే .. భువనగిరి, ఆలేరు (రాజాపేట), రామన్నపేట కోర్టు పరిధిలోని రైతు వేదికలలో యాదాద్రి భువనగిరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అగ్రీ లీగల్ ఎయిడ్ క్లినిక్‌లను పనిచేస్తున్నాయి. భువనగిరి, రాజాపేట రైతు వేదికలోని పారా లీగల్ వాలంటీర్లకు 16.06.2023న కొందరు రైతులు ధాన్యం అమ్మకాల్లో తరుగు విషయంలో నష్టపోయినట్లు ఫిర్యాదు చేశారు. భువనగిరి ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే.మురళీమోహన్, రైతుల దరఖాస్తులను పరిశీలించి, సంబంధిత అధికారులైన జిల్లా సివిల్ సప్లై అధికారి, ఆయా మండల వ్యవసాయ విస్తరణ అధికారులు, రైస్ మిల్లర్లు, ఐకేపీ, పీఏసీఎస్ అధికారులతో పలు దఫాలుగా కౌన్సిలింగ్ నిర్వహించి రైతులకు జరిగిన నష్టంపై పరిహారం ఇప్పించేలా ఇరు పక్షాలను ఒప్పించి పరిష్కరించారు. న్యాయ సేవదికార సంస్థ చొరవతో రైతులకు నష్టపరిహారం చెల్లించడానికి స్వతంత్రంగా ముందుకు వచ్చిన మిల్లర్లను న్యాయమూర్తి అభినందించారు. రైతులుకష్టపడి పంటలు పండిస్తున్నారని, దేశానికి వెన్నుముక అయిన రైతు సంతోషంగా ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని, అందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. సమస్య పరిష్కార దిశగా చొర చూపిన జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనివాస్‌రెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ మమత, వ్యవసాయ విస్తరణ అధికారులు అనిల్,నారాయణ, వెంకన్న, పారా లీగల్ వాలంటీర్ కొడారి వెంకటేష్, బి.రాంబాబు, కే.శైలం, కే.మల్లేశంలను న్యాయమూర్తి అభినందించారు.

# ప్రజలకు కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చేవరకు ప్రజల పక్షాన పోరాడుతాం

*రాజాపేట (ప్రభాతవార్త):*

రాజాపేట మండలంలోని వివిఎస్‌జి గార్డెన్‌లో ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా శనివారం రాజాపేట మండల అధ్యక్షులు కాయితి బాల్‌రెడ్డి అధ్యక్షతన రాజాపేట మండల నాయకుల, శక్తి కేంద్ర ఇంచార్జ్‌లు, బూత్ అధ్యక్షుల, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కర్ణాటకకి చెందిన ఎమ్మెల్యే డాక్టర్ చంద్రు లమాని మాట్లాడుతూ.. బూత్ స్థాయి నుంచి ప్రతి కార్యకర్త బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రతి గడపకు తెలియజేస్తూ, కార్యకర్తలు గెలుపే లక్ష్యంగా పని చేస్తే ఆలేరు గడ్డపై కాషాయ జెండా ఎగరడం ఖాయమని ఈన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్, పడాల శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హరిశంకర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్, ఆలేరు అసెంబ్లీ కన్వీనర్ చిరిగె శ్రీనివాస్, మాజీ అసెంబ్లీ కన్వీనర్ కానుగంటి శ్రీనివాస్‌రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు బి.బాలయ్య, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి బుల్లెట్ మాధురి, చంద్ర, బీజేవైఎం ఆలేరు నియోజకవర్గ కన్వీనర్ బానోతు నరేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.




# మండలంలో ఘనంగా హరితహారం

*ఆత్మకూరు(ఎం), (ప్రభాతవార్త) :*



మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో శనివారం వజ్రోత్సవ ముగింపు దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటారు. ఎంపీపీ తండా మం గమ్మశ్రీశైలం మాట్లాడుతూ .. ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా మొక్కలను నాటి సంరక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కే.నరేందర్‌గుప్తా, ఎంపీడీవో బీ.యాదగిరి, స్థానిక సర్పంచ్ జెన్నాయికోడె నగేష్, ఉపసర్పంచ్ బీ.నవ్య, నాయకులు యాసా లక్ష్మారెడ్డి, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి ఆనంద్‌కుమార్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు నాయిని నర్సింహారెడ్డి, బాసిపోయిన ఉప్పలయ్య, ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి, వివిధ గ్రామాల వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# బీసీలను మోసం చేసిన పార్టీలను ఓడించాలి

*భూధాన్‌పోచంపల్లి, (ప్రభాతవార్త) :*

బీసీలకు ఎంతటి ప్రాధాన్యత ఇచ్చిందో కేసీఆర్ ప్రకటించిన బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే జాబితా చూస్తే అర్థమైతుందని, రిజర్వేషన్‌లు ఉన్నవి కాబట్టి ఎస్సీ, ఎస్టీ సీట్లు కదిలించలేదని, రిజర్వేషన్‌లు లేని అత్యధిక జనాభా ఓటర్లు ఉన్న బీసీలు చేస్తే బాగుంటుందని బహుజన ప్రజా శక్తి (ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల హక్కుల ఉద్యమ వేదిక) రాష్ట్ర కన్వీనర్ నల్ల లక్ష్మణ్ శుక్రవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఒక్కటే కాదని, దాదాపు మిగిలిన పార్టీల జాబితా కూడా ఇంతే ఉంటుందని, రెండు రోజుల్లో అది బహుజనులంతా గమనిస్తారని, అన్ని అగ్రకుల రాజకీయ ఆధిపత్యం, అన్ని పార్టీలు ఎస్సీ, ఎస్టీ, బీసీలను మోసం చేసేవేనని బహుజనులు గుర్తించాలని అన్నారు. బంధు జన రాజ్యాధికారం కోసం ఆలోచించకుండా అన్ని పార్టీలు మోసం చేస్తున్నాయని, బీసీలకు, ఎస్సీ, ఎస్టీలకు ప్రాధాన్యత ఇవ్వని రాజకీయ పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు.

# నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి పల్లా వెంకట్‌రెడ్డి

*మోటకొండూర్ (ప్రభాతవార్త):*

నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని జెడ్పీటీసీ పల్లా వెంకట్‌రెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని మొక్కలు నాటేవి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. స్వాతంత్ర భారత వజ్రోత్సవాల సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం కోటి మొక్కలు నాటించే కార్యక్రమంలో భాగంగా మండలంలోని దిలావర్‌పూర్, గిరిబోయిన గూడెం, చాడ, కొండాపురం, ఇక్కుర్తి, ముత్తిరెడ్డిగూడెం, మండలంలోని వివిధ గ్రామాలలో కలిపి శనివారం 13668 మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వీరస్వామి, ఎంపీటీసీలు, వివిధ గ్రామాల సర్పంచులు, సెక్రటరీలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలి


*గుండాల (ప్రభాతవార్త):*

అర్హత కలిగి గృహలక్ష్మి పథకం కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరిని గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలని సిపిఎం గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం గుండాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ.. బీసీలకు, మైనార్టీలకు రూ.లక్ష ఆర్థిక సహాయం లాంటివి గ్రామసభలు పెట్టి ఆ సభల్లో నిజమైన పేదలను, లబ్ధిదారులను ఎంపిక చేయాలని కోరారు. గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా అనేక మంది నిరుపేదలు ప్రభుత్వం ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇస్తుందని కండ్లు కాయలు కాసేలా ఎదురు చూశారని, ఇప్పుడు గృహలక్ష్మి పథకం కింద దరఖాస్తులు తీసుకున్నదని ఇప్పటికైనా ఇండ్లు లేని ఇంటి స్థలము ఉన్న ప్రతి ఒక్కరికి గృహలక్ష్మి పథకంకు ఎంపిక చేయాలని అన్నారు. అనేకమంది పేదలు నూతన రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్నారని, వారందరికీ వెంటనే నూతన రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అర్హత ఉండి వివిధ కారణాల చేత ఆగిపోయిన పెన్షన్లను పునరుద్ధరించాలని, ఇంకా అర్హత ఉన్న వారందరికీ అన్ని రకాల పెన్షన్లు ఇవ్వాలని కోరారు. వచ్చే నెల ఒకటి నుండి ఏడవ తేదీ వరకు బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# అభివృద్ధికి ఆకర్షితులై బిఆర్ఎస్‌లో చేరికలు

హుజూర్‌నగర్ ఆగస్ట్ 26 ప్రభాతవార్త

అభివృద్ధి ఆకర్షితులై బిఆర్ఎస్‌లోకి చేరికలు జరుగుతున్నాయని హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శనివారం హుజూర్‌నగర్‌లోని పార్టీ కా ్యంప్ కార్యాలయంలో చింతలపాలెం మండలం దొండపాడు గ్రామానికి చెందిన ఎంపిటిసి -2 తోట సంధ్యారాణి, భారతీయ భారతీయ జన తాపార్టీ జిల్లా కార్యదర్శి తోట శేషులతోపాటు కొంతమంది కార్యకర్తలు గులాబి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే సైదిరెడ్డి వారిని గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్ ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజూర్‌నగర్ నియోజకవర్గ ్ంతోపాటు రాష్ట్రంలో గత 8 ఏళ్లుగా కొనసాగుతున్న అభివృద్ధికి, ఇతర పార్టీల నుండి ఆగకుండా వలసలు కొనసాగుతున్నాయన్నారు. సిఎం కెసిఆర్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి తెరాస పార్టీలో చేరడం జరిగిందని, కొత్త పాత తేడా లేకుండా అందరిని సమానంగా చూసే పార్టీ ఒక్క తెరాస పార్టీయేనని అన్నారు. అందరు కలిసికట్టుగా పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, తెరాసపార్టీలో కెసిఆర్ నాయకత్వంలో అందరుపని చేయాలని పార్టీలో చేరిన కార్యకర్తలకు అండగా ఉంటుందని ఎవరు అధైర్యపడవద్దని అందరు పార్టీకోసం కలిసి కట్టుగా పని చేయాలని కోరారు.



బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రా మాల రూపురేఖలు మారిపోయాయని అన్నారు. గ్రామ పంచాయితీల అభివృద్ధి కోసం అధిక మొత్తంలో నిధులు మంజూరు చేస్తుందని అన్నారు. గ్రామా లలో గతంలో అడుగంటిన చెరువులన్నీ ప్రస్తుతం జలకళతో దర్శనమిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో చింతలపాలెం మండల పార్టీ అధ్యక్షులు మధిర సత్యనారాయణరెడ్డి, ఎంపిపి వెంకటరెడ్డి, జడ్‌పిటిసి చింతారెడ్డి సైదిరెడ్డి, సీనియర్ నాయకులు మధిర రంగారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు పోతంశెట్టి శ్రీని వాసరావు, ధణేశ్వరరావు, అబ్బాస్, రోసిరెడి , సత్యం పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ వార్త

### నోముల భగత్ అభ్యర్థిత్వాన్ని మార్చాలి

త్రిపురారం,26ఆగస్టు,ప్రభాతవార్త:

నాగార్జున సాగర్ ఎమ్మెల్యే బిఆర్ఎస్ అభ్యర్థిగా నోముల భగత్ అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తూ యాదవ సంఘం ఆధ్వర్యంలో శనివారం సమావేశం నిర్వహించారు. మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామంలో మాజి ఎమ్మెల్యే గుండెబోయిన రామ్మూర్తి నివాసంలో సమావేశం నిర్వహించారు.సమావేశంలో నాయకులు మన్నెం రంజిత్ యాదవ్, కడారు అంజయ్య, కట్టెబోయిన గురవయ్యలు మాట్లాడుతూ స్థానికులకే పార్టీ టికెట్ కేటాయించాలన్నారు.అభ్యర్థిని మార్చకుంటే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. ఈ సమావేశంలో నాయకులు కట్టెబోయిన అనిల్ కుమార్,పెద్దబోయిన శ్రీనివాస్, రావుల భిక్షం,గుండెబోయిన కోటేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

### బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా బాల వెంకటేశ్వర్లు

నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 26 ప్రభాతవార్త

భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్‌గా నేరేడుచర్లకు చెందిన బాల వెంకటేశ్వర్లు ఎంపికైనారు. ఈ సందర్భంగా బాల వెంకటేశ్వర్లును స్థానిక బిజెపి కార్యాలయంలో మండల, పట్టణ అధ్యక్షులు పార్లనబోయిన విజయ్‌కుమార్, సంకలమద్ది సత్యనారాయణరెడ్డిల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం సన్మాన గ్రహీత బాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బిజెపి పార్టీ బలోపేతానికి రానున్న ఎన్నికలలో బిజెపి విజయానికి కృషి చేస్తానన్నారు.తన మీద నమ్మకంతో బిజెపి తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్‌గా నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి, ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావుకు అధికార ప్రతినిధి పోరెడ్డి కిషోర్‌రెడ్డి, జిల్లా అధ ్యక్షులు బొబ్బా భాగ ్యరెడ్డి, కార ్యవర్గ సభ్యులు గట్టు శ్రీకాంత్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యవర్గ



సభ్యులు కొత్తూరు వెంకటేశ్వర్లు, బిజెపి నాయకులు కాంపల్లి నారాయణరెడ్డి, పట్టణ, మండల ఉపాధ్యక్షులు జూలూరు అశోక్, పల్లెపంగ వీరబాబు, ప్రధాన కార్యదర్శి కొనతం నాగిరెడ్డి, కార్యదర్శి రాజేష్‌రెడ్డి, కోశాధికారి గొడ్డేటి పవన్, వివిధ మోర్చాల అధ్యక్షులు చింతలచెరువు సతీష్, పర్సనబోయిన సత్యం, కాల్వ సైదులు, పార్టీ ఆఫీస్ ఇంఛార్జ్ దేవిరెడ్డి నాగిరెడ్డి, నాయకులు ఎడవెల్లి సైదిరెడ్డి, కడియం సతీష్, కిరణ్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

### హరితహారంలో భాగంగా మొక్కలు నాటిన సర్పంచ్ మధు

మోత్కూరు ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా మండలంలోని పొడిచేడు గ్రామంలో స్థానిక సర్పంచ్ పేలపూడి మధు ఆధ్వర్యంలో హరితహారం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రచ్చ కల్పన, సర్పంచ్ పేలపూడి మధు, ఏఎస్ఐ ఎల్లయ్య, జిల్లా ప్రత్యేక అధికారి బి.యాదయ్య, ఎంపీడీఓ మనోహర్‌రెడ్డి, ఎంపీటీసీ ధిటి సంధ్యారాణి, ఉపసర్పంచ్ కప్పే వెంకటేశం, ఎంపీఓ రవుల్, పంచాయతీ కార్యదర్శి చిన్నం కిరణ్, ఫీల్డ్ అసిస్టెంట్ వీరాస్వామి, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, పల్లె డాక్టర్ దివ్య, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంజలి స్కూల్‌లో సాంప్రదాయసిద్ధంగా బోనాల పండుగ

నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 26 ప్రభాతవార్త

నేరేడుచర్లలోని అంజలి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శ్రావణమాసం సందర్భంగా శనివారం బోనాల పండుగ కార్యక్రమాన్ని అత్యంత సాంప్రదాయ సి ద్ధంగా జరుపుకున్నారు. పాఠశాలలో ప్రత్యేకంగా అలంకరించిన అమ్మవారికి వేద పండితులు అన్నంభొట్ల ఫణికుమారశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలునిర్వహించి విద్యార్థినిలు బోనమెత్తగా మేళతాళాలతో స్థానిక ప్రధాన వీధుల్లో ఊరేగింపుగా, నృత్యాలు, కోలాటం, డప్పు వాయిద్యాలతో ప్రదక్షిణ చేశారు.తెలంగాణ సాంప్రదాయ సిద్దంగా నిర్వహించిన బోనాల ఉత్సవాలు స్థానికులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అలక సైదిరెడ్డి,కౌని ్సలర్ అలక సరిత,




పాఠశాల డైరెక్టర్ సుంకర క్రాంతికుమార్, న్యాయవాది సుంకర ప్రదీప్తి, అధ్యాపక బృందం, విద్యార్థుల తల్లిదం డ్రులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

### స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా మొక్కలు నాటిన ఎంపీపీ

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా తెలంగాణ కోటిమొక్కల హారం కార్యక్రమంలో ఎంపీపీ బుక్కా సుశీల రవీందర్‌నాయక్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోగుల ఆంజనేయులు, మండల స్పెషల్ ఆఫీసర్ జింకల శ్యాంసుందర్, ఎంపీడీఓ మానే ఉమాదేవి, ఏఈఓ ఉమారాణి, అంగన్వాడీ టీచర్లు, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# క్రీడా ప్రాంగణాలకు అందజేయనున్న క్రీడా పరికరాలు

ప్రభాతవార్త, సూర్యాపేట

స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయంలో శనివారం 1, 7, 2, 4వ స్థాయి సంఘాల సమావేశం జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ గుజ్జా దీపిక యుగంధర్‌రావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని క్రీడా ప్రాంగణాలకు క్రీడా పరికరాలను అందజేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల స ంఖ్య పెరిగేలా కృషి చేయాలని, విద్యార్థుల సంఖ్యకనుగుణంగా ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలన్నారు. నిరుపయోగంగా ఉన్న వైకుంఠదామాలను నెలకొకసారి శు భ్రం చేసేలా ఉత్తర్వులు జారీ చేయాలని జాజిరెడ్డిగూడెం జడ్పీటీసీ చిన్నవీరప్రసాద్ కోరారు. అర్వపల్లి జంక్షన్‌లో స్పీడ్‌బ్రేకర్ల వద్ద రేడియం లైట్లు, ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని, చెరువులు ఆక్రమణకు గురవుతున్నందున చర్యలు చేపట్టాలని కోరారు. హుజూర్‌నగర్ జడ్పీటీసీ సైదిరెడ్డి మాట్లాడుతూ లింగగిరి, అమరవరంలో మైనర్ కాలువల్లో తూములు పూడిపోయినందున మరమ్మత్తులు జరిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీలు కృష్ణకుమారి, దామోదర్‌రెడ్డి, నర్సయ్య, శైలజ, కోఆప్షన్ సభ్యులు ఇమ్రాన్, సీఈవో సురేష్ అధికారులు పాల్గొన్నారు.

### ప్రతి గ్రామపంచాయతీలో 750 మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం

రాజాపేట ప్రభాతవార్త:

భారత స్వతంత్ర వజ్రోత్సవాల భాగంగా రాజాపేట మండలంలో ప్రతి గ్రామపంచాయతీ 750 మొక్కలు నాటే కార్యక్రమము శనివారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోపాగాని బాలమని, జెడ్పీటీసీ చమకుర గోపాల్, ఎంపీఓ దినకర్, ఏఫ్ఏఎన్ఏఓ వెంకటేశం, మెడికల్ అధికారి నర్సింహ, ఏపిఎం నర్సింహా, ఏపీఓ కరుణాకర్, సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పథకాల అమలులో పారదర్శకత పాటించాలి

ప్రభాతవార్త, సూర్యాపేట

సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత పాటించాలని కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో వివిధ శాఖల ఆధ్వర్యంలో అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను సమీక్షించారు. బిసి చేతి వృత్తులు, కులవృత్తుల వారికి అందజేస్తున్న లక్ష ఆర్థిక సహాయం సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లో రుణసహాయం అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మైనార్టీ సంక్షేమ ఆర్థిక సహాయం పథకం కింద చేసుకున్న దరఖాస్తులు పరిశీలించి అర్హులైన వారికి రుణాలు అందించాలన్నారు. గృహలక్ష్మి పథకం కింద 58564 దరఖాస్తు ్లు రాగా ఇప్పటి వరకు 53124 దరఖాస్తులను పరిశీలించినట్లు, అర్హులైన వారికి విడతల వారీగా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అందించనున్నట్లు తెలిపారు. నూతన కలెక్టరేట్‌లో ఈ నెల 31 వరకు అన్ని శాఖలను మార్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు




కలెక్టర్ వెంకటరెడ్డి, జడ్పీ సీఈవో సురేష్‌కుమార్, డిఎఫ్ఓ సతీష్‌కుమార్, డిపిఓ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటి కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

*తుంగతుర్తి 26 ప్రభాతవార్త*

మొక్కలు నాటి వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎంపిపి గుండగాని కవిత రాములుగౌడ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని గానుగుబండ గ్రామంలో స్వతంత్ర భారత వజ్రోత్సవాల ముగింపు ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా స్థానిక సర్పంచ్ నల్లు రామచంద్రారెడ్డితో కలిసి మొక్కలు నాటి మాట్లాడారు. ప్రపంచంలోనే ఎక్కడ లేని విధంగా సిఎం కెసిఆర్ హరితహారం వల్లే వాతావరణ సమతుల్యం ఏర్పడిందని దీంతో వర్షాలు సకాలంలో కురుస్తున్నాయని అన్నారు. మొక్కలు పెంచడం ద్వారా మంచి ఆక్సిజన్ లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ భీంసింగ్‌నాయక్, గ్రామ కార్యదర్శి కృష్ణ, బిఆర్ఎస్ నాయకులు గుండగాని రాములుగౌడ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య, ఉప సర్పంచ్ పోలేపాక



పరమేష్, గ్రామశాఖ అధ్యక్షుడు శ్రీను, దుర్గయ్య, సూర్యప్రకాష్, సోమయ్య, వార్డు సభ్యులు, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# తుంగతుర్తి




# గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట

*తుంగతుర్తి 26 ప్రభాతవార్త*

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని ఎంపిపి గుండగాని కవిత రాములుగౌడ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని గానుగుబండ గ్రామంలో జడ్పీ నిధుల నుండి రూ.5 లక్షలు, ఎంపిపి నిధుల నుండి రూ.6 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు, డ్రైనేజీ పనుల నిర్మాణానికి స్థానిక సర్పంచ్ నల్లు రామచంద్రారెడ్డితో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ హయాంలో పల్లెల్లో మౌలిక సదుపాయాలు గణనీయంగా పెరిగాయని అన్నారు. గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీలు, పల్లె ప్రకృతి వనం, నర్సరీలు, డంపింగ్ యార్డులు, ఇంటింటికి మిషన్ భగీరథ నీరు, వైకుంఠధామాలు, పల్లె దవాఖానాలు, హరితహారం ద్వారా చెట్ల పెంపకం తదితర సదుపాయాలను కల్పించిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కిందని కొనియాడారు. అనంతరం బిఆర్ఎస్ కార్యకర్త పోలేపాక లింగమయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి సర్పంచ్ నల్లు



రామచంద్రారెడ్డి క్వింటా బియ్యంతో పాటు రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ భీంసింగ్‌నాయక్, గ్రామ కార్యదర్శి కృష్ణ, బిఆర్ఎస్ నాయకులు గుండగాని రాములుగౌడ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య, ఉప సర్పంచ్ పోలేపాక పరమేష్, గ్రామశాఖ అధ్యక్షుడు శ్రీను, దుర్గయ్య, సూర్యప్రకాష్, సోమయ్య, వార్డు సభ్యులు, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# ఆర్థికసాయం అందజేత

*జాజిరెడ్డిగూడెం 26 ప్రభాతవార్త*



మండల పరిధిలోని పర్సాయపల్లి గ్రామానికి చెందిన బైరబోయిన నరేష్ ఇటీవల గుండెపోటుకు గురై చికిత్స పొంది ఇంటికి వచ్చిన అతడిని ఆరాధ్య ఫౌండేషన్ చైర్మెన్ తాడోజు వాణి శ్రీకాంత్‌రాజ్ పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ మండల అధ్యక్షులు బైరబోయిన సైదులు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, సభ్యులు రవికుమార్, విజయ్, మహేష్, నరహరి, నాగరాజు, ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

*శాలిగౌరారం 26 ప్రభాతవార్త*

లయన్స్ క్లబ్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గురజాల సర్పంచ్ గుండా శ్రీనివాస్ కోరారు. శనివారం శాలిగౌరారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురజాల గ్రామపంచాయతీ వద్ద ఏర్పాటు చేసిన ఉచిత షుగర్, బిపి పరీక్షలను సర్పంచ్ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలు ఒకప్పుడు పట్టణాలకే పరిమితం అయ్యాయన్నారు. ఇప్పుడు గ్రామీణ ప్రాంతంలో కూడా లయన్స్ క్లబ్ సేవలు ప్రజల సేవల కొరకు విస్తరించడం అభినందనీయమన్నారు. వంద మందికి పైగా ఉచిత పరీక్షలు చేసి మందులు పంపిణి చేశారు. అనంతరం గ్రామపంచాయతీ ఆవరణలో మొక్కలు నాటారు. మథర్ థెరిస్సా జన్మదినం పురస్కరించుకొని ప్రాథమిక పాఠశాల, అంగనివాడీ కేంద్రంలోని విద్యార్థులకు బిస్కెట్స్, గర్భిణీ స్త్రీలకు బ్రెడ్ ఫ్యాకెట్స్‌ను పంపిణీ చేశారు.



ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ బుడిగె శ్రీనివాసులు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు వేణుగోపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షులు దునక వెంకన్న, కోశాధికారి రామ్మూర్తి, ప్రతినిధులు భిక్షం, శ్రీనివాస్, భీష్మచారి, ఆర్ఎం డాక్టర్లు అశోక్, నర్సింహచారి, పంచాయతీ కార్యదర్శి మహేష్, వార్డు మెంబర్లు, అంగనివాడీ టీచర్లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభించిన కౌన్సిలర్

*తిరుమలగిరి 26 ప్రభాతవార్త*



తిరుమలగిరి మున్సిపాల్టీ పరిధిలోని 8వ వార్డులో సిసి రోడ్డు పనులను వార్డు కౌన్సిలర్ శాగంటి అనసూయ శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు శాగంటి రాములు, జేరిపోతుల బాబు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

*తిరుమలగిరి 26 ప్రభాతవార్త*



మదర్ థెరిస్సా పుట్టిన రోజు, దేవులపల్లి గణేష్ పుట్టిన రోజు సందర్భంగా మున్సిపాల్టీ పరిధిలోని మాలిపురం బుడగ జంగాల కాలనీలో అన్నదాత దేవులపల్లి గణేష్ సమకూర్చిన అన్నదాన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మంద పద్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి కందుకూరి లక్ష్మయ్య, కోశాధికారి గాదరబోయిన సురేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రజలకు వైద్య సేవలు భేష్

*మద్దిరాల 26 ప్రభాతవార్త*




గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచిత వైద్య సేవలు ఉచితంగా మందుల పంపిణీ చేస్తున్న కృష్ణవేణి ఫౌండేషన్, సిఎస్ఏ సాంఘీక సేవా సంస్థ సహాయం పేదలకు ఎంతో ఉపయోగపడుతుందని డాక్టర్ అనిల్ అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గం రెడ్డిగూడెంలో శనివారం నిర్వహించిన ఉచిత ఆరోగ్య శిబిరం ప్రారంభించి మాట్లాడారు. ప్రజా సేవ పరమవధిగా ఆరోగ్య పరిరక్షణ ఉద్యమం చేపట్టిన కృష్ణవేణి ఇస్మాయిల్ దంపతులను అభినందించారు. గ్రామంలో సుమారు 200 మంది ప్రజలకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. గ్రామాల్లో ఆరోగ్యంపై శ్రద్ధతో కృష్ణవేణి ఫౌండేషన్ చేస్తున్న కృషికి తోడుగా సిఎస్ఏ సాంఘీక సేవా సంస్థ కలిసి సేవా కార్యక్రమాలు చేయడం ప్రజల్లో సంతోషం వ్యక్తమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు అనిల్, విజయ, రూబి, ఏరియా కో ఆర్డినేటర్ స్వర్ణ, పిట్టల మహేష్, కో ఆర్డినేటర్లు లత, రమణ, నిర్మల, మంగమ్మ, గ్రామ పెద్దలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యల సాధనలో డిటిఎఫ్ ముందంజ



*తిరుమలగిరి 26 ప్రభాతవార్త*

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో డిటిఎఫ్ ముందంజలో ఉంటుందని డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రేపాక లింగయ్య అన్నారు. శనివారం తిరుమలగిరి మండలంలో డిటిఎఫ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు నిర్వహించాలని కోరారు. పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, పాత పిఆర్‌సి బకాయిలు వెంటనే చెల్లించాలని, మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించాలని పిఆర్‌సిపై కమిటీని నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఆనంద్‌భాస్కర్, జిల్లా కార్యదర్శులు సిద్దిక్ పాష, ప్రభాకర్, క్రాంతికుమార్, నరేష్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## హరితహారంలో భాగస్వాములు కావాలి

*జాజిరెడ్డిగూడెం 26 ప్రభాతవార్త*

ప్రతి ఒక్కరు మొక్కలు నాటి హరితహారంలో భాగస్వాములు కావాలని ఎంపిపి మన్నె రేణుక లక్ష్మినర్సయ్య యాదవ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని ఉయ్యాలవాడ గ్రామంలో స్వతంత్ర ముగింపు ఉత్సవాల్లో భాగంగా కోటి వృక్షార్చన కార్యక్రమంలో మొక్కలు




నాటారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శనగరపు సుశీల యాదగిరి, పంచాయతీ సెక్రటరీ లింగయ్య, ఈసి నగేష్, టిఏ నాగమణి, ఏడుకొండలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగార్చిన ప్రజాప్రతినిధులు, అధికారులు

*మర్రిగూడ, ఆగస్టు 26 (ప్రభాతవార్త)*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలను మర్రిగూడ మండలంలోని సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు నీరుగార్చిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు మండలంలో నిర్వహించిన కోటి వృక్షార్చన కార్యక్రమం పూర్తిగా విఫలమైంది. ఉదయం 10 గంటలకు రాజాపేట త ండా గ్రామపంచాయితీలో ఈ కార్యక్రమాన్ని ఎంపిపి మెండు మోహన్‌రెడ్డి, జడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డిల చేతుల మీదుగా ప్రారంభించా ల్సి న కార్యక్రమానికి ఎంపిపి, జడ్పీటీసీలతో సహా మండలంలోని ప్రజా ప్రతినిధులంతా గైర్హాజరయ్యారు. అంతే కాకుండా అటవీశాఖ అధికారులు సెక్షన్ ఆఫీసర్ బండారు రవీందర్‌గౌడ్, బీట్ ఆఫీసర్లు లావణ్య, నవీన్‌లు మాత్రం విధి నిర్వహణకు హాజరైనట్లు సమాచారం. ఆయా గ్రామపంచాయితీల ప్రజాప్రతినిధులు, మండల సంబంధిత అధికారులు ఈ కార్యక్రమంలో హాజరు కాకపోవడం ప్రభుత్వ లక్ష్యాన్ని అధికారులు పూర్తిగా నీరుగార్చారనడానికి నిదర్శనం. అయితే ఒక రోజు ముందుగా మండల విలేకరులకు రాజాపేట తండా గ్రామ పంచాయితీలో కోటి వృక్షార్చన కార్యక్రమానికి హాజరు కావాలని మర్రిగూడ మండల పరిషత్ కార్యాలయం నుండి సోషల్ మీడియాలో సూపరిటెండెంట్ సయ్యద్ యాకూబ్ సమాచారం అందజేశారు. అందుకు మండలంలోని విలేకరులంతా అధికారుల సమాచారం రాజాపేట తండాలో కార్యక్రమ నిర్వహణకు హాజరయ్యారు. గ్రామపంచాయితీ సర్పంచ్, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులెవరూ కోటి వృక్షార్చన కార్యక్రమ ప్రదేశం కోసం ఎదురుచూశారు. ఉదయం 11 గంటలకు వరకు కూడా ఎదురు చూసినప్పటికీ అధికారులు, ప్రజాప్రతినిధుల నుండి ఎలాంటి సమాచారం లేకపోవడంతో విలేకరులు అసంతృప్తి వ్యక్తం చేశారు. పూర్తి సమాచారం సేకరించగా ప్రజలకు అవసరం కాని ఓ ప్రైవేట్ వెంచర్‌లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిసింది. పైగా రాజాపేట తండా సర్పంచ్ విలేకరులకు సమాచారం ఇవ్వాలని సూపరింటెండెంట్ కోరగా ఒక ఫోటో వారి కోసం సోషల్ మీడియాలో పెడతామని నిర్లక్ష్య ధోరణిలో సమాధానం ఇస్తూ విలేకరులను అవమానించారు. పైగా విలేకరులతో సూపరింటెండెంట్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్‌కు చెప్పినా అభ్యంతరం లేదని సమాధానం ఇవ్వడం కొసమెరుపు. ఏది ఏమైనా ప్రజలకు చేరాల్సిన ప్రభుత ్వ లక్ష్యం మర్రిగూడ ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధుల గైర్హాజరుపై మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.

# శివన్నగూడెంలో పట్టపగలు భారీ చోరీ

### ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన వైనం

### పోలీసులు పట్టించుకోవడం లేదని బాధితుడి ఆరోపణ

*మర్రిగూడ, ఆగస్టు 26 (ప్రభాతవార్త)*

మర్రిగూడ మండల పరిధిలోని శివన్నగూడెంలో పట్టపగలు భారీ చోరీ జరిగిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. బాధితుడు పోలీసులకు ఫిర్యాధు చేసినప్పటికీ గత నాలుగు రోజులుగా నిర్లక్ష్య ధోరణిలో వ్యవహరించడం బాధితుడు అసహనానికి గురవయ్యారు. వివరాలు ఇలా ఉన్నాయి. బాధితుడు రవి తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 23న శివన్నగూడ గ్రామంలో ఉదయం 10:40 గంటల ప్రాంతంలో పోగాకు రవి కుటుంబ సభ్యులు పొలం వద్దకు వెళ్లగా ఇంట్లో ఎవరూ లేరని నిర్ధారించుకున్న మహిళ ముఖానికి స్కార్ఫ్ కట్టుకుని ఇంట్లోకి ప్రవేశించి ఇంటి తాళాలు, బీరువా తాళాలను తీసుకుని తులంన్నర బంగారం, కిలో వెండి, రూ. 50 వేల నగదును అపహరించి తిరిగి ఎమీ తెలియనట్లుగా చప్పుడు కాకుండా వెళ్లిపోయింది. సదరు కాలనీలో ఉన్న సిసి కెమెరాల్లో సంఘటన మొత్తం రికార్డు అయింది. ముఖానికి కట్టుకున్న స్కార్ఫ్‌ను గ్రామ ఎంపిటిసి ఇంటి ముందు గల ఆంజనేయస్వామి గుడి ముందు నుండి నడుచుకుంటూ కొత్త బస్టాండ్ వరకు వెళ్లినట్లు సిసి కెమెరాల్లో రికార్డయింది. తదనంతరం మహాలక్ష్మి అనే ప్యాసింజర్ ఆటోలో ప్రయాణించినట్లు స్థానికులు తెలిపారు. ఈ విషయంపై బాధితుడు పొగాకు రవి మర్రిగూడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాధు చేశారు. తక్షణం చోరీకి పాల్పడిన నిందితులను పట్టుకుని తమను ఆదుకోవాలని గత నాలుగైదు రోజులుగా పోలీసులను కోరుతున్నా పట్టించుకోవడం లేదని బాధితుడు వాపోతున్నారు.

# ఆశా వర్కర్లకు నెలకు రూ. 18 వేలు వేతనం ఇవ్వాలి

*మర్రిగూడ, ఆగస్టు 26 (ప్రభాతవార్త)*



ఆశా వర్కర్లకు నెలకు రూ. 18 వేలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శనివారం మండల కేంద్రంలోని తహాసీల్దార్ కార్యాలయం ముందు జరిగిన ఆశా వర్కర్లు ధర్నా నిర్వహించి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహాసీల్దార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్ల యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు మట్టం భాగ్యమ్మ, జంపాల వసంతలు మాట్లాడుతూ ఆశా వర్కర్లకు కనీస వేతనం నెలకు రూ. 18 వేలు ఇవ్వాలని, టిబి, స్పూటమ్ డబ్బాలను ఆశాలతో మోపించకూడదన్నారు. టిబి, లెప్రసీ, కంటి వెలుగు తదితర పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలన్నారు. ఆశా వర్కర్లకు పనిభారం తగ్గించాలని, కనీస వేతనం నెలకు రూ. 18 వేలు ఇవ్వాలని, 8 గంటల పని విధానం అమలు చేయాలన్నారు. బిపి, షుగర్, థైరాయిడ్ వివిధ సర్వేలు చేస్తే వాటికి అదనంగా వేతనాలు ఇవ్వాలని, హెల్త్ కార్డు సౌకర్యం కల్పించాలని, ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏర్పుల పద్మ, కాలం సుజాత, భీమనపల్లి అరుణ, సైదాభీ, కలకొండ వెంకటమ్మ, కలమ్మ, కౌసల్య, జాజాల అనిత, ఆ నగోతు రోజా, పందుల పద్మ, రమావత్ జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పలువురి పరామర్శ

*చిట్యాల, ఆగస్టు 26 (ప్రభాతవార్త)*

మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డుకు చెందిన కుక్కల కిరణ్ అనారోగ్యంతో మృతి చెందాడు. శనివారం పలు పార్టీల నాయకులు కిరణ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవీందర్ మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు మాస శ్రీనివాస్, తీగల శివ, శేపూరి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు జిట్టా నగేష్, సిఐటియు జిల్లా జిల్లా ఉపాధ్యక్షుడు నారబోయిన శ్రీనివాస్ కిరణ్ మృత దేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. పోకల యేసురత్నం, జంపాల వెంకన్న, గంగారం గణేష్, బోడ శ్రీను, జిట్టా దుర్గేష్‌లు పాల్గొన్నారు.



# పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణానికి భూమి పూజ

*నార్కట్‌పల్లి, ఆగస్టు 26 (ప్రభాతవార్త)*



నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో నూతనంగ ఆనిర్మించనున్న ముదిరాజ్ కులస్తుల ఆరాధ్యదైవం పెద్దమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి స్థానిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య శనివారం భూమిపూజ నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఆలయ కమిటి సభ్యులు ఆయనను శాలువాలతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, దెబ్బాక శ్రీధర్, పుల్లెంల ముత్తయ్య, జెనిగె కార్తిక్, రామలింగం, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.




# మహిళా సంఘం సభ్యురాలు మృతి

*మర్రిగూడ, ఆగస్టు 26 (ప్రభాతవార్త)*



మహిళా సంఘం సభ్యురాలు మృతి చెందిన సంఘటన మండలంలోని ఎరుగండ్లపల్లి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన చింతకుంట్ల అండాలు(35) గత కొన్ని రోజులుగా అనారోగ్యానికి గురైంది. చికిత్స నిమిత్తం హైద్రాబాద్‌లోని ప్రముఖ ఆసుపత్రులు నిమ్స్ లో కూడా చికిత్స పొందారు. అయినప్పటికీ గత మూడు రోజులు గా తీవ్ర అస్వస్థతకు గురై శనివారం మృతి చెందింది. మృతురాలు ఝాన్సీలక్ష్మి మహిళా సంఘం అధ్యక్షురాలిగా పని చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం మహిళా సంఘంలో సభ్యురాలిగా కొనసాగుతుంది. మృతురాలికి భర్త, కుమార్తె ఉన్నారు. అండాలు మృతి పట్ల పలువురు సంతాపం తెలిపారు. మృతురాలు స్త్రీనిధి రుణం పొందడంతో ఇన్సూరెన్స్ వర్తింపజేయాలని గ్రామ సర్పంచ్ మాడెం శాంతమ్మ వెంకయ్య ప్రభుత్వాన్ని కోరారు.

# అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

*నిడమనూరు, ఆగస్టు 26 (ప్రభాతవార్త)*



మండల వ్యాప్తంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కోసం తమ పేరు నమోదు చేసుకోవాలని నాగార్జునసాగర్ నియోజక వర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి జె. శ్రీనివాస్ తెలిపారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల తహసీల్దార్లు, ఎస్ఐలతో ఎన్నికల సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్‌కు ఓటు హక్కే వజ్రాయుధమని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణయ్య, ఎస్ఐ గోపాలరావు, శోభన్‌బాబు, వివిధ మండలాల తహసీల్దార్లు, ఎస్ఐలు, ఈవిఎం అధికారి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నాటిన ప్రతి మొక్కను రక్షించాలి

*మునుగోడు ఆగస్ట్ 26 (ప్రభాతవార్త)*

భారత స్వాతంత్ర వజ్రోత్సవాల ముగింపు సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఒకేరోజు కోటి మొక్కలు నాటే కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. హరితహారంలో భాగంగా శనివారం మండలకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, ఆస్పత్రులు, కార్యాలయాలలో ఎంపిపి కర్నాటి స్వామియాదవ్, ఎంపిడివో ఆర్.భాస్కర్ ఆధ్వర్యంలో కోటి వృక్షార్చన కార్యక్రమంలో మొక్కలునాటి నీరు పోశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్క చుట్టూ ఫెన్సింగ్ వేసి సంరక్షించాలన్నారు. వెంచర్లు, ప్రైవేట్ స్థలాల యజమానులు స్వచ్ఛందంగా మొక్కలను పెంచాలన్నారు. హరితహారం వల్లనే వాతావరణ సమతుల్యం ఏర్పడుతుందని, సకాలంలో వర్షాలు పడి పాడి పంటలతో ప్రజలు సంతోషంగా ఉంటారన్నారు. రాష్ట్రంలో 7.7శాతం పచ్చదనం పెరిగిందంటే కేవలం సిఎం కెసిఆర్ వల్లనే సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపివో సుమలతారెడ్డి, డాక్టర్ మాధురి, ఏపివో శీనయ్య, పంచాయతీ కార్యదర్శి మురళీమోహన్, జక్కుల శ్రీను, శరత్‌బాబు, పందుల నరసింహ, వేట రామస్వామి, పాలకూరి అశోక్, కార్యాలయాల సిబ్బంది, గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# హరిత విప్లవానికి నాందిగా తెలంగాణ రాష్ట్రం

**- ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటాలి**

**- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి**

*హుజూర్‌నగర్‌టౌన్ ఆగస్ట్ 26 ప్రభాతవార్త*



హరిత విప్లవానికి నాందిగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడటం ఎంతో గర్వకారణమని స్థానిక శాసన సభ్యులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శనివారం హుజూర్‌నగర్ మున్సిపాల్టీ కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా 27వ వార్డులో విద్యార్థులతో కలిసి ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సైదిరెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని తెలంగాణలో ఉద్యమంలా ఏకధాటిగా 8 సంవత్సరాలు నడిపించిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. హరిత హారంలో భాగంగా మొక్కలు నాటడమే కాకుండా నాటిన ప్రతి మొక్కను కాపాడేలా ప్రతి ఒక్కరు వారి దినచర్యలో భాగంగా చేసిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎన్నో కోట్ల మొక్కలను నాటడం, నాటిన ప్రతి మొక్కను నేడు పచ్చదనంతో గ్రామాలకు స్వాగతం పలుకు తుందన్నారు. నియోజకవర్గవ్యాప్తంగా లక్షల సంఖ్యలో మొక్కలు నాటి వాటిని పరిరక్షించడంలో కూడా అధికారుల పాత్ర అభినందనీయ మన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటడం బాధ్యతగా తీసుకోవాలన్నారు. అధికారులు వాటిని పర్యవేక్షించాలని లేనట్లయితే అధికారులపై కూడా అదేస్థాయిలో చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వరరావు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అమర్ నాథ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి అమర్ గౌడ్, కౌన్సిలర్ ఎరగాని గురవయ్యాగౌడ్, పిఏసిఎస్ చైర్మన్ ఎరగాని శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏసి ఫంక్షన్‌హాల్‌ను ప్రారంభించిన మంత్రి, ఎమ్మెల్యే

*తిరుమలగిరి 26 ప్రభాతవార్త*



మున్సిపాల్టీ కేంద్రంలోని ఆర్‌విఎస్ ఏసి ఫంక్షన్‌హాల్‌ను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న తిరుమలగిరి మున్సిపాల్టీ కేంద్రంలో ఇలాంటి ఏసి ఫంక్షన్‌హాల్ అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఫంక్షన్‌హాల్ నిర్వాహకులు కొప్పుల రేణుక వెంకటరెడ్డి, గుంటకండ్ల స్వాతి రాజశేఖర్‌రెడ్డి, మార్కెట్ చైర్మెన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్, మున్సిపాల్టీ వైస్ చైర్మెన్ రఘునందన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్వయంభు శివలింగమును దర్శించుకున్న ఎమ్మెల్యే శానంపూడి

*మేళ్ళచెరువు ఆగస్ట్ 26 ప్రభాతవార్త*



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వ రస్వామివారి ఆలయంలో శనివారం శ్రావణ మాసోత్సవ కార్యక్రమాలలో హుజూర్‌నగర్ నియోజకవర్గ శాసన సభ్యులు శానంపూడి సైదిరెడ్డి పాల్గొని స్వయంభు శివలింగమును దర్శించుకొని మొక్కుకున్నారు. శ్రావణ ఏకాదశ రుద్రాభిషేకములలో, కుంకుమార్చనలలో విశేష అర్చనా కార్య క్రమాలల్లో పాల్గొన్న ఎమ్మెల్యేను ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో ఆశీర్వదించి సత్కరించారు. ఈ కార్య క్రమాలలో సర్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డి, ఆలయ చైర్మన్ వర్రా వెంకటరెడ్డి, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక రాధాకృష్ణ మూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, ఉప సర్పంచ్ బుస్సా లక్ష్మిశ్రీనివా సరావు, బోగాల బాలవెంకటరెడ్డి, బచ్చు శ్రీనివా సరెడ్డి, కూన్‌రెడ్డి శ్రీనివాసరెడ్డి, శంభిరెడ్డి, వెంకటరెడ్డి, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, పెద్ద సంఖ్యలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, ముఖ్య నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన ఎమ్మెల్యే

*తిరుమలగిరి 26 ప్రభాతవార్త*



తిరుమలగిరి మున్సిపాల్టీ పరిధిలోని 1వ వార్డులో మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ శనివారం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజిని రాజశేఖర్, వైస్ చైర్మెన్ రఘునందన్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను, మార్కెట్ కమిటీ చైర్మెన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్, వార్డు కౌన్సిలర్లు, శ్రీలత, అనసూయ, ప్రియలత, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హరితహారంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

**- అదనపు కలెక్టర్ ప్రియాంక**

*నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 26 ప్రభాతవార్త*



హరితహారం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని జిల్లా అదనపు కలెక్టర్ చక్కా ప్రియాంక అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న హరితహారం కార్యక్రమంలో భాగంగా శనివారం నేరేడుచర్ల మున్సిపాల్టీపరిధిలోని రామాపురం వెంచర్‌లో దశాబ్దివనంలో మొక్కలు నాటినసందర్భంగా మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను రక్షించాలన్నారు. మొక్కల పెంపకంలో ప్రభుత్వ లక్ష్యాన్ని సాధించడం కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ చందమళ్ల జయబాబు, కౌన్సిలర్లు కొదమగుండ్ల సరిత, షేక్ బాష, కమీషనర్ కె.శ్రీనివాసరెడ్డి, డిఇ.స్వాతి, బిఆర్ఎస్ నాయకులు వేమూరి నారాయణ, మున్సిపల్ కార్యాలయ అధికారులు, సిబ్బంది, ఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

*పెన్‌పహాడ్, ఆగస్టు 26 ప్రభాతవార్త*

మండలంలోని గ్రామాల్లో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కోసం తమ పేరు నమోదు చేసుకోవాలని బిఎల్‌వోలు దాసరి విజయ కోరారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక ఓటర్ నమోదు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. ఓటర్‌కు ఓటు హక్కే వజ్రాయుధమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎల్‌వోలు గుండపునేని ఊర్మిల, ఊరుకొండ సుజాత తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

**ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్**

*నాగార్జునసాగర్, ఆగస్టు 26, ప్రభాతవార్త:*



టిఆర్ఎస్ పార్టీతోనే నందికొండ మున్సిపాలిటీ మరింత అభివృద్ధి చెందుతుందని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ అన్నారు. శనివారం ఆయన పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్‌తోనే సాగర్ అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ సందర్భంగా వారు హిల్ కాలనీలో రెండు కోట్ల వ్యయంతో నిర్మించ తలపెట్టిన ధోబిఘాట్‌ను ప్రారంభించారు. అనంతరం పైలాన్‌కాలనీలో రూ. 8.5కోట్లతో నెహ్రూ స్థంభం నుండి జెన్‌కో గెస్ట్ హౌస్ వరకు 60ఫీట్ల రోడ్డు పనులను, రోడ్డు విద్యుత్ దీపాలంకరణకు ప్రారంభం చేశారు. ఈకార్యక్రమంలో జెడ్పిటిసి అబ్బిడి కృష్ణారెడ్డి, మున్సిపల్ కమీషనర్ వీరారెడ్డి, రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మారెడ్డి, మున్సిపల్ చైర్మన్ కర్ణ అనూష శరత్‌రెడ్డి, వైస్ చైర్మన్ మందా రఘువీర్, పట్టణ అధ్యక్షులు బత్తుల సత్యనారాయణ, రాహుల్ కౌన్సిలర్ రమేజి, ఊర శ్రీనివాస్, చంద్రశేఖర్, మధు, కాటుకృష్ణ, చైర్మన్ ముఖ్య సలహాదారు కర్ణ శరత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించిన వ్యవసాయ అధికారి వై. సుచరిత

*కేతేపల్లి, ఆగస్టు 26, ప్రభాతవార్త:*



కేతేపల్లి మండల పరిధిలోని ఉప్పలపాడు గ్రామంలో వ్యవసాయశాఖ హరితహారం కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యవసాయ అధికారి వై.సుచరిత పాల్గొని పొలం గట్లపై మునగ మొక్కలు నాటడం జరిగింది. తదుపరి హరితహారం ముఖ్య ఉద్దేశాన్ని రైతులకు వివరించి రైతులు అందరూ కూడా పొలం గట్లపై అనుకూలమైన టేకు, మునగా తదితర మొక్కలు నాటుకోవాలని తద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడాలని తెలిపారు. అలాగే రైతులు వారియొక్క పొలాలలో కొంత వరకు ఆయిల్‌ఫామ్ సాగుకు మొగ్గు చూపాలని తెలియజేశారు. తరువాత కేతేపల్లి మండల కేంద్రంలో ఉన్న ఏఆర్ఎస్‌కె ఎరువుల షాప్ నందు ప్రవేశించి ఎరువుల లభ్యత మరియు అమ్మకాలు గురించి అడిగి షాపులో ఉన్న ఎరువుల లభ్యత మరియు అమ్మకాలు గురించి అడిగి షాపులో ఉన్న ఎరువుల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. ఎరువుల అమ్మకాలు తప్పని సరిగా ఈపిఓస్ మెషిన్ ద్వారా మాత్రమే చేయాలనీ తెలిపారు. కార్యక్రమంలో డిఏఓ వై సుచరిత, నకిరేకల్ మార్కెట్ కమిటి చైర్మన్ కె. ప్రదీప్‌రెడ్డి, ఉప్పలపాడు సర్పంచ్ జి.శశికళ, యంఏఓ పురుషోత్తం, ఏఈఓ బాలరాజు, పిఎస్ లక్ష్మినారాయణ, రైతులు వెంకట్‌రెడ్డి, సైదులు, రవి, లింగయ్య శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నాటిన మొక్కలను శ్రద్ధగా పెంచాలి

*మేళ్ళచెరువు ఆగస్ట్ 26 ప్రభాతవార్త*



మండల కేంద్రమైన మేళ్ళ చెరువులో శని వారం హరితహారం, కోటి వృక్షార్చన కార్య క్రమా లలో హుజూర్‌నగర్ నియో జకవర్గ శాసన సభ్యులు శానంపూడి సైదిరెడ్డి పాల్గొని మొ క్కలు నాటారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ సరైన సమయాలలో సక్ర మంగా వర్షాలు కురిసేందుకు, కాలుష్యాన్ని నివారించేందుకు భారీ సంఖ్యలో మొక్కలు నాటాలని, నాటిన మొక్కలను శ్రద్ధగా పెంచాలని కోరారు. ఈ కార్య క్రమాలలో ఎంపిడివో మహ్మద్ ఇసాక్ హుస్సేన్, సర్పంచ్ పందిళ్లపల్లి శంకరెడ్డి, బుస్సా లక్ష్మిశ్రీనివాసరావు, ఇర్ల నారాయణరెడ్డితోపాటు పెద్ద సంఖ్యలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.